




Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 356 | గురువారం 16 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



IRS PUBLICATIONS
irspublications12@gmail.com


# దాడులు ఉధృతం

- నాలుగో రోజూ క్షిపణుల జ్వాలలు
- ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జిలను కూల్చేస్తాం : అమెరికా
- మరిన్ని ఇంధన మార్గాలను మూసేస్తాం : ఇరాన్

**టెహ్రాన్– సూర్య వాస్తవం**

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇప్పుడప్పుడే చల్లారేలా కన్పించడం లేదు. అమెరికా సైన్యం మంగళవారం వరుసగా నాలుగో రోజు రాత్రి కూడా ఇరాన్‌పై దాడులు చేసింది. ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని విధిస్తున్నట్లు దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత అమెరికా సేనలు దాడులను ఉధృతం చేశాయి. మరోవైపు ఇరాన్ కూడా ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. సముద్రయాన కారిడార్లపై పెత్తనం కోసం అమెరికా ప్రయత్నిస్తే మరిన్ని ఇంధన మార్గాలను మూసివేస్తానని హెచ్చరించింది. అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్ దళాలు బుధవారం జోర్డాన్, కువైట్, బహ్రైన్‌పై విరుచుకుపడ్డాయి. జోర్డాన్‌లోని అజ్రక్ వైమానిక స్థావరంపై డ్రోన్ దాడి జరిగింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక ఆస్తులపై ప్రతీకారం తీర్చుకుంటానని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఇరాన్ కనుక చర్చలకు రాకపోతే వచ్చే వారం దాని విద్యుత్ ప్లాంట్లను, బ్రిడ్జిలను ధ్వంసం చేస్తానని ట్రంప్ బెదిరించారు. 'చివరి వరకూ ఇంధన లక్ష్యాల జోలికిపోను. చివరగా వాటి పైనే దాడి చేస్తాం' అని చెప్పారు. మధ్యప్రాచ్యంలో ఘర్షణలు కొనసాగుతుండడంతో చమురు ధరలు బుధవారం మరో రెండు శాతం పెరిగాయి.

**భారత మెరైన్ ఇంజినీర్ మృతి**

సైప్రస్ పతాకంతో ప్రయాణిస్తున్న కంటైనర్ నౌక జీఎఫఎస్ గెలాక్సీపై ఒమన్ తీరంలో ఇరాన్ జరిపిన దాడిలో గాయపడిన భారతీయ మెరైన్ ఇంజినీర్ హేరంబ్ కర్మార్కర్ (30) చనిపోయాడు. ఈ మేరకు కంపెనీ నుంచి తమకు సమాచారం అందిందని కర్మార్కర్ మామ వివేక్ టాండన్ రాయిటర్స్ వార్తా సంస్థకు తెలియజేశారు. కర్మార్కర్




మృతితో మూడు రోజుల వ్యవధిలో ఇరాన్ దాడులలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల సంఖ్య రెండుకు చేరింది. రెండు ఎమిరేట్స్ చమురు ట్యాంకర్లపై ఇరాన్ చేసిన దాడిలో మన దేశానికి చెందిన ఓ నావికుడు మరణించగా మరో ఎనిమిది మంది గాయపడ్డారు.

**ఇరాన్ సైనిక స్థావరంపై అమెరికా దాడి... ఏడుగురు మృతి**

అమెరికా దాడుల్లో ఇప్పటి వరకూ 30 మంది పౌరులు చనిపోయారని ఇరాన్ ప్రభుత్వం సమాచారం అందించగా ఓ సైనిక స్థావరంపై జరిగిన దాడిలో ఏడుగురు సిబ్బంది మరణించారని, అనేక మంది గాయపడ్డారని టెహ్రాన్ మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. బంపర్‌లోని సైనిక స్థావరంలోని అతిథి గృహం, గార్డు పోస్ట్‌లు, నివాస ప్రాంగణాలపై

- మిగతా 2లో..


# ప్రజారాజధానిగా అమరావతి అభివృద్ధి

- ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచేలా నగరం
- సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష



**అమరావతి– సూర్య వాస్తవం**

రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి నివసించేలా రాజధాని అమరావతి ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్ ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచే ప్రపంచ స్థాయి నగరంగా.. అమరావతి?2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ఎ÷–లాన్, రెండో విడత.. ల్యాండ్ పూలింగ్ స్కీమ్ -2 రూపకల్పన పనుల పురోగతిపై అధికారులు, సింగపూర్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులు ప్రాజెక్టు పరిధి, అమలు ప్రణాళిక, దశలవారీ కార్యాచరణను ముఖ్యమంత్రికి వివరించారు. ఏరియా ప్లాన్, మౌలిక వసతుల ప్రణాళిక, పెట్టుబడి నమూనా వంటి అంశాలను ప్రాజెక్టులో భాగం చేస్తున్నట్టు తెలిపారు.



ఉద్యోగాలు కల్పించేలా అమరావతి ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లతో అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా నిర్మిస్తున్నామని? ఎల్‌నినోతో సమస్య తలెత్తినా? పట్టిసీమ ద్వారా గోదావరి జలాలు కృష్ణా నదికి తీసుకురావడంతో రాజధాని ప్రాంతం జల వనరులతో కళకళలాడుతోందని చెప్పారు. అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసేలా క్రియేటివ్ సిటీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. గ్లోబల్ బెంచ్ మార్కింగ్ చేరుకోవడం, అత్యధిక తలసరి ఆదాయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు వివరించారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానంతో పర్యావరణ అనుకూల విధానాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు? ఈ సమీక్షకు మంత్రి పి.నారాయణ, పురపాలక, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు సురేశ్ కుమార్, పీయూష్ కుమార్ సహా ఇతర ఉన్నతాధికారులు సూటించారు.



## వైసీపీ హయాంలో వేసిన కేసులో చంద్రబాబుకు హైకోర్టులో ఊరట

- అమరావతి అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు, నారాయణలకు ఊరట
- అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరిగాయంటూ అప్పట్లో సీఐడీకి ఫిర్యాదు చేసిన ఆళ్ల
- ఆధారాలు లేవంటూ పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

2లో



## వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమం

- కేంద్రంతో చర్చలేకుండా దీక్ష విరవించను..
- నేడు సామూహిక నిరాహార దీక్ష

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం**

నీట్ పేపర్ లీక్, సీబీఎస్ఈ అవకతవకలు వంటి విద్యా రంగ వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ

- మిగతా 2లో..



## అయోధ్య రామమందిరం సీఈఓ పోస్టుకు అనూహ్య స్పందన..

- వెయ్యికి పైగా దరఖాస్తులు
- అయోధ్య రామమందిరం సీఈఓ పోస్టుకు దరఖాస్తుల వెల్లువ
- నోటిఫికేషన్ ఇచ్చిన రెండు రోజుల్లో వెయ్యికి పైగా అప్లికేషన్లు

2లో



## చంద్రబాబు సానుభూతిపరులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు

- భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి
- ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ
- చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు

2లో

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



## గతంలో మమ్మల్ని అడ్డుకున్నారు..

- ఇప్పుడు జగన్‌కు పూర్తి స్వేచ్ఛనిస్తున్నాం: లోకేశ్
- ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలతో లోకేశ్ సమావేశం
- ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఉద్ఘాటన

**అమరావతి – సూర్యవాస్తవం**

"గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబును ఇంటి నుంచి బయటకు రానీయకుండా గేట్లకు తాళాలు వేయించారు. కానీ ఈరోజు మేం జగన్ స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లేందుకు అనుమతిస్తున్నాం. ఇదే మాకూ, వారికీ ఉన్న తేడా" అని మంత్రి, టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ అన్నారు. బుధవారం ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

- మిగతా 2లో..

# పెట్టుబడుల గమ్యస్థానం

- ఫ్యూచర్ సిటీలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

**కందుకూరు– సూర్య వాస్తవం**



తెలంగాణను ప్రపంచంలోనే అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీలో బుధవారం అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ప్రపంచ స్థాయి, కాలుష్యరహిత, అత్యాధునిక నగరంగా హైదరాబాద్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్‌కు 100కు పైగా దేశాల ప్రతినిధులు, వేలాది కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారని, ఫార్చ్యూన్--500 సంస్థల పెట్టుబడులను తెలంగాణకు ఆకర్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ప్రస్తుతం దేశ జనాభాలో తెలంగాణ వాటా సుమారు 2.5 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో రాష్ట్రం వాటా 5 శాతం ఉందని, దాన్ని 2047 నాటికి 10 శాతానికి పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ లక్ష్య సాధనకు భారీ పెట్టుబడులు, అత్యాధునిక మౌలిక వసతులు, విస్తృత ఉపాధి అవకాశాలు అవసరమని తెలిపారు.

తెలంగాణ--2047 అభివృద్ధి విధానాన్ని అంతర్జాతీయ నిపుణుల సూచనలతో రూపొందించినట్టు చెప్పారు. సింగిల్ విండో విధానం, పారదర్శక అనుమతుల వ్యవస్థ, వేగవంతమైన భూ కేటాయింపులతో పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణాన్ని

- మిగతా 2లో..

# గతంలో మమ్మల్ని అడ్డుకున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

"జగన్ రాయలసీమ బిడ్డ కాదు, ఈ సీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ" అని లోకేశ్ ఘాటుగా విమర్శించారు. బ్రాహ్మణి స్టీల్స్ పేరుతో 14,000 ఎకరాల భూమిని కారుచౌకగా కొట్టేసి, 10,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఆరోపించారు. ఓబులాపురం గనుల నుంచి దోచుకున్న సొమ్ముతోనే సాక్షి పత్రిక, టీవీలను ఏర్పాటు చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్ల పాలనలో కడప జిల్లాకు జగన్ చేసిందేమీ లేదని, ఆయన నియోజకవర్గమైన పులివెందులకు నీళ్లిచ్చింది కూడా చంద్రబాబేనని గుర్తుచేశారు.

"గొడ్డలి పార్టీ ఫ్యాక్షనిజం తెస్తే, మేం ఫ్యాక్టరీలు తెస్తున్నాం. రాయలసీమలో వారు రక్తాన్ని పారిస్తే, మేం ఉద్యోగాల పంట పండిస్తున్నాం" అని లోకేశ్ అన్నారు. తమ ప్రభుత్వం జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌కు భూమిపూజ చేసిందని, ఎస్ఏఈఎల్ ఎనర్జీ ప్లాంట్‌ను ప్రారంభించిందని తెలిపారు.

**ఎంతచేసినా కార్యకర్తల రుణం తీర్చుకోలేం**

వైసీపీ హయాంలో దారుణహత్యకు గురైన బీసీ నేత నందం సుబ్బయ్య కుటుంబాన్ని ఆదుకుని, పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూల్‌లో చదివిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో ఎన్నిరకాలుగా ఇబ్బంది పెట్టినా ఎత్తిన పసుపు జెండా దించకుండా పార్టీకి అండగా నిలిచింది కార్యకర్తలేనని లోకేశ్ అన్నారు. ఎంతచేసినా వారి రుణం తీర్చుకోలేమని భావోద్వేగంతో చెప్పారు.

"ప్రొద్దుటూరు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నాపై కోడిగుడ్లతో దాడిచేసి, భయపెట్టాలని చూశారు, జి.ఓ. నెం.1 పేరుతో పాదయాత్రను అడ్డుకోవాలని విఫలయత్నం చేశారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోట కడప జిల్లా. మధ్యలో రెండు ఎన్నికల్లో ఇబ్బందిపడినా గత ఎన్నికల్లో పోరాడిన కార్యకర్తలు పార్టీకి గత వైభవం తెచ్చారు. అధికారంలోకి వచ్చామని కష్టకాలాన్ని మర్చిపోకూడదు. నేను పాదయాత్ర బుక్ చూసినపుడు ఆనాటి స్మృతులన్నీ గుర్తుకువస్తుంటాయి" అని వివరించారు. ఈ నెల 24న రెండో విడత 'తల్లికి వందనం' నిధులను జమ చేయనున్నట్లు ప్రకటించారు. రూ.4000 పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు వంటి హామీలను అమలు చేస్తున్నామన్నారు. వైఎస్ఆర్‌సిపి హయాంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించామని, చెత్తపన్నును రద్దు చేశామని తెలిపారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, నాయకులందరూ వర్గాలను పక్కనపెట్టి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల గమ్యస్థానం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. పెట్టుబడిదారుల సమస్యలను ప్రతి నెలా స్వయంగా సమీక్షించి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశ్రామిక, పర్యాటక, ఇంధన, క్రీడలు, ఆరోగ్యం, సంక్షేమ రంగాలకు సమగ్ర విధానాలను రూపొందించామన్నారు. నాణ్యమైన విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటుతో తెలంగాణలో డేటా సెంటర్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని, దీనివల్ల ఐటీ, సాఫ్ట్‌వేర్, అనుబంధ పరిశ్రమలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వచ్చే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ముందస్తు ప్రణాళికతో నగరాభివృద్ధి**

హైదరాబాద్‌ను కాలుష్యరహిత, సుస్థిర మహానగరంగా తీర్చిదిద్దేందుకు ఎలక్ట్రిక్ బస్సులు, ఈవీ వాహనాలకు ప్రోత్సాహకాలు, పన్ను మినహాయింపులు వంటి చర్యలను ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఢిల్లీ కాలుష్యం, ముంబై వరదలు, బెంగళూరు ట్రాఫిక్ సమస్యలు వంటి పరిస్థితులు హైదరాబాద్ లో తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నగరాభివృద్ధి చేపడుతున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల, రీజినల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న విస్తార ప్రాంతాన్ని తయారీ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసి, విద్యుత్, నీరు, భూమి, అనుమతులు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులను అందుబాటులో ఉంచడం ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా రైతులు ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్ల అభివృద్ధి కోసం భూములు అందించి రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సహకారాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని అన్నారు. రైతులకు న్యాయమైన, మెరుగైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ యాజమాన్యానికి, ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, అవసరమైన అన్ని అనుమతులను ప్రభుత్వం అత్యంత వేగంగా మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా కొనసాగాలని సంస్థను కోరారు.

## అయోధ్య రామమందిరం

# సీఈఓ పోస్టుకు అనూహ్య స్పందన..

అయోధ్య – సూర్యవాస్తవం

అయోధ్య రామమందిరం నిర్వహణ కోసం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నూతనంగా ప్రకటించిన ప్రధాన కార్యనిర్వహణాధికారి (సీఈఓ) పోస్టుకు అనూహ్య స్పందన లభిస్తోంది. నోటిఫికేషన్ విడుదలైన రెండు రోజుల్లో వెయ్యికి పైగా దరఖాస్తులు ట్రస్టుకు అందడం విశేషం. ఆలయ పరిపాలన, ఆర్థిక వ్యవహారాలను మరింత క్రమబద్ధీకరించి, వృత్తిపరమైన ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ట్రస్ట్ ఈ సీఈఓ పదవిని సృష్టించింది. దీని కోసం జులై 13వ తేదీన దరఖాస్తులను ఆహ్వానించగా, అభ్యర్థులలో అత్యధికులు విశ్రాంత బ్యూరోక్రాట్లు, మాజీ సీనియర్ పరిపాలనాధికారులు ఉండటం గమనార్హం. జూలై 18 సాయంత్రం 4 గంటల వరకు గడువు ఉన్నందున, దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. దరఖాస్తుల పరిశీలన నిమిత్తం ముగ్గురు సభ్యులతో కూడిన ఒక ఎంపిక కమిటీని ఇప్పటికే ఏర్పాటు చేశారు. ఈ పరిశీలన ప్రక్రియ జులై 19 నుంచి ప్రారంభం కానుంది. గడువు ముగిసిన వెంటనే షార్ట్‌లిస్ట్ చేయడం, ఇంటర్వ్యూల నిర్వహణ వంటి ప్రక్రియలు చేపడతారు. జూలై 22న జరగనున్న ట్రస్ట్ సమావేశంలో సీఈఓ నియామకంపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

**వివాదాల నేపథ్యంలోనే ఈ నియామకం**

ఆలయ విరాళాల దారిమళ్లింపునకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై విచారణ కొనసాగుతున్న తరుణంలో ఈ నియామక ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసులో ఇప్పటికే కొందరు సిబ్బందిని అరెస్ట్ చేయగా, ఉత్తరప్రదేశ్ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరుపుతోంది. ఈ క్రమంలోనే ఆలయ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడామే లక్ష్యంగా సీఈఓను నియమిస్తున్నట్లు తెలుస్తోంది. మాజీ ఐపీఎస్ అధికారి అమితాబ్ ఠాకూర్ కూడా ఈ పదవికి దరఖాస్తు చేసినట్లు బహిరంగంగా ప్రకటించారు. ఎంపికైన సీఈవో పనితీరు ఆధారంగా ఆ తర్వాత పొడిగింపు ఉంటుంది. ట్రస్ట్ నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేయడం, ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడం మరియు ఆలయ కార్యకలాపాలు సజావుగా సాగేలా చూడటం వంటివి నూతన సీఈఓ ప్రధాన బాధ్యతలుగా ఉంటాయి.

# వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 18 రోజులుగా జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేస్తున్న పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పరిస్థితి చాలా విషమంగా ఉంది. వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్నప్పటికీ, ఆందోళనలో లేవనెత్తిన డిమాండ్లను పట్టించుకునేందుకు ముందుకు రాకుండా కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తుంది. ప్రతిపక్ష నాయకులు, ప్రముఖులు, విద్యావేత్తలు , 1,800 మందికి పైగా పౌరుల విజ్ఞప్తులను పక్కనపెట్టి, ప్రభుత్వం చర్చలు జరపాలని కోరుతూ వాంగ్‌చుక్ తన దీక్షను విరమించడానికి నిరాకరించారు. ఆయన మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారు. సోనమ్ వాంగ్‌చుక్ చాలా బలహీనంగా ఉన్నారని, ఆయనను ప్రతిక్షణం పర్యవేక్షిస్తున్నామని వైద్య బృందం తెలిపింది. వాంగ్‌చుక్‌కు సంఘీభావంగా, సీజేపీ గురువారం సామూహిక నిరాహార దీక్షను ప్రకటించింది. ఎస్ఎఫ్ఐ కూడా గురువారం నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించింది. దీక్ష ప్రారంభించి నప్పటి నుంచి వాంగ్‌చుక్ బరువు సుమారు తొమ్మిది కిలోలు తగ్గింది. వాంగ్‌చుక్‌తో కలిసి నిరాహార దీక్ష ప్రారంభించిన కొందరు విద్యార్థి నేతలను ఆసుపత్రికి తరలించారు.

జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న శాంతియుత ఆందోళనను భగ్నం చేయడానికి సంఘ్ పరివార్ పలు ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఆందోళనను దేశద్రోహంగా చిత్రీకరించేందుకు సంఘ్‌పరివార్ గూండాలను జంతర్ మంతర్‌కు పంపుతున్నారని సీజేపీ అధికార ప్రతినిధి అశుతోష్ రంగ అన్నారు. 25వ రోజు కొనసాగిన ఈ ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు రాజకీయ, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు బుధవారం జంతర్ మంతర్‌కు చేరుకున్నారు. స్టాండప్ హాస్యనటుడు, రాజకీయ వ్యంగ్య రచయిత కునాల్ కమ్రా, కాంగ్రెస్ ఎంపీ ప్రశాంత్ పడోలే, భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ సంఘీభావం తెలిపారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతూ బహిరంగ లేఖ రాశారు.

**సోనమ్ వాంగ్‌చుక్‌కు అందించిన వైద్య సహాయం, తీసుకున్న చర్యలేంటీ?కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు**

సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ఆరోగ్యం క్షీణిస్తున్న నేపథ్యంలో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఢిల్లీ హైకోర్టు స్పందించింది. వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని అత్యంత తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం, కేంద్రానికి, ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఆయనకు ఇప్పటివరకు అందించిన వైద్య సహాయం, తీసుకున్న చర్యలపై సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. సోనమ్ వాంగ్‌చుక్ ప్రస్తుతం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఆయన ఆరోగ్యం వేగంగా క్షీణిస్తోందని, ఇప్పటికే సుమారు తొమ్మిది కిలోల బరువు తగ్గారని, పరిస్థితి మరింత విషమించే ప్రమాదం ఉందని పిల్ దాఖలైంది. ఆయన ప్రాణాలను కాపాడేందుకు అవసరమైతే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని, అవసరమైతే ద్రవాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోర్టును పిటిషనర్ కోరారు. ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించిన హైకోర్టు, వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై ఏ చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రాన్ని, ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే ఆయనకు తక్షణ వైద్య సాయం అందించేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై కూడా వివరణ కోరింది. విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలపై జరుగుతున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమానికి మద్దతుగా వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.

# దాడులు ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

వమంగళవారం రాత్రి అమెరికా దళాలు 13 క్షిపణులను ప్రయోగించాయని వివరించింది. ఇరాన్ క్షిపణి -- డ్రోన్ కేంద్రాలు సహా హార్ముజ్ సమీపంలోని అనేక సైనిక లక్ష్యాలపై అమెరికా దాడులు చేసింది. హోవేజెహ్ నగరంలో ఉన్న గోధుమ నిల్వ కేంద్రాన్ని కూడా అమెరికా వదలలేదు.

రక్షణ బిల్లును అడ్డుకున్న డెమొక్రాట్లు

అమెరికా సెనెట్‌లో ట్రంప్ ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. 1.15 ట్రిలియన్ డాలర్ల వార్షిక రక్షణ విధాన బిల్లును సెనెట్‌లోని డెమొక్రాట్లు అడ్డుకున్నారు. ఇరాన్ యుద్ధంతో తాము విసిగిపోయామని అంటూ అమెరికా సేనలను యుద్ధభూమికి పంపే ముందు కాంగ్రెస్‌ను ట్రంప్ సంప్రదించలేదని విమర్శించారు. 'ఎలాంటి అనుమతులు, వ్యూహం లేకుండా ట్రంప్ యుద్ధాన్ని మొదలు పెట్టారు. దాని నుంచి ఎలా బయటికి రావాలో కూడా ఆయనకు తెలియడం లేదు' అని సెనెట్‌లో డెమొక్రాట్ నేత, న్యూయార్క్ సెనెటర్ చక్ స్కూమర్ వ్యాఖ్యానించారు. బిల్లును తాము వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. బిల్లుకు అనుకూలంగా 50 ఓట్లు, వ్యతిరేకంగా 46 ఓట్లు వచ్చినప్పటికీ వంద మంది సభ్యులున్న సెనెట్ నుంచి బిల్లు ముందుకు పోవాలంటే 60 ఓట్లు అవసరమవుతాయి. బిల్లును రిపబ్లికన్ సభ్యులందరూ బలపరిచారు. పెంటగాన్ భారీ బడ్జెట్‌కు ఆమోదం తెలిపితే ఇరాన్ యుద్ధాన్ని సమర్థించినట్లు అవుతుందని డెమొక్రాట్లు అభిప్రాయపడ్డారు. అమెరికా ప్రజల కోసం ఉద్దేశించిన సామాజిక కార్యక్రమాలకు కోత పెడుతూ సైనిక బడ్జెట్‌ను ఒకటిన్నర ట్రిలియన్ డాలర్లకు పెంచాలన్న ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలను కూడా వారు వ్యతిరేకించారు. ఈ మొత్తానికి అదనంగా బడ్జెట్ రీకన్సిలియేషన్ ప్రక్రియ కింద మరో 350 బిలియన్ డాలర్లు ఇవ్వాలని కాంగ్రెస్‌ను ట్రంప్ కోరారు. దీనికి కాంగ్రెస్ ఓకే చెబితే డెమొక్రాట్ల మద్దతు అవసరం లేకుండానే నిధులు మంజూరు అవుతాయి.

అందరూ కలిసే చేయాలి..

**లేదంటే ఎవరూ చేయొద్దు.. చమురు వ్యాపారంపై ఇరాన్**

పశ్చిమాసియాలో చమురు ఎగుమతులు చేస్తే అన్ని దేశాలు కలిసే చేయాలని.. లేదంటే ఎవరూ చేయకూడదని ఇరాన్ స్పష్టం చేసింది. బహ్రెయిన్ లోని యూఎస్ నేవీ స్థావరంపై ఐఆర్‌జీసీ దాడులు చేసిన అనంతరం ఈ ప్రకటన వెలువడింది. తమను కాదని ముందుకు వెళ్తే.. అమెరికా మిత్రదేశాల చమురు, గ్యాస్ ఎగుమతి మార్గాలను కూడా లక్ష్యంగా చేసుకుంటామని.. పశ్చిమాసియా నుంచి చమురు, గ్యాస్ ఎగుమతుల మొత్తాన్ని ఆపుతామని హెచ్చరించింది. 'హార్ముజ్ జలసంధిపై నియంత్రణ సాధించామని చెబుతూ.. అమెరికా నిన్న రాత్రి హిందూ మహా సముద్రంలో సముద్రపు దొంగలను మోహరించింది. నౌకల రాకపోకలకు మార్గాలను మూసివేసి.. చమురు, గ్యాస్‌లను ప్రపంచానికి అందకుండా చేసింది. దీనివల్ల ఆ దేశ ఆర్థిక ప్రత్యర్థుల ప్రయోజనాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వారి దుర్మార్గాలకు తగిన బుద్ధి చెప్పడానికి మా దళాలు బహ్రెయిన్‌లోని 5వ ఫ్లీట్ బేస్‌పై విజయవంతంగా దాడి చేశాయి. ఈ దాడుల్లో ఎన్ఎస్ఐ మేనేజ్‌మెంట్ సెంటర్, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు ధ్వంసమయ్యాయి. పశ్చిమాసియాలో వ్యాపారం చేస్తే అందరూ కలిసే చేయాలి. లేదంటే ఎవరూ చేయకూడదు' అని ఐఆర్‌జీసీ హెచ్చరించింది.

లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయిల్

ఓ వైపు అమెరికా-ఇరాన్‌లు పరస్పర దాడులు చేసుకుంటుంటే.. మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో గాజాలోని ఓ కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

**ఇరాన్‌కు సహకారాన్ని ఆపడానికి చైనా కృషి చేయట్లేదు: అమెరికా రాయబారి**

ఇతర దేశాలపై దాడులు చేయడానికి ఇరాన్‌కు పలు చైనా కంపెనీలు సహకరిస్తున్నాయని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి మైక్ వాల్ట్ ఆరోపించారు. ఈ విషయంలో చైనా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదన్నారు. హూతీలపై ఆయుధాల నిషేధాన్ని విధించిన ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని కూడా పలు చైనా కంపెనీలు, ఇతర సంస్థలు ఉల్లంఘించాయని పేర్కొన్నారు.

**మూతపడనున్న మరో జలసంధి**

అమెరికా, దాని మిత్రదేశాలకు ఉపయోగపడుతున్న అన్ని ఎగుమతి కారిడార్లను మూసేస్తానని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) హెచ్చరికలు జారీ చేసింది. ఐఆర్‌జీసీ దళాలు ఇప్పటికే హార్ముజ్ జలసంధిని మూసేశాయి. తాను నిర్దేశించిన మార్గాలలో కాకుండా ఇతర కారిడార్లలో ప్రయాణం సాగిస్తున్న నౌకలపై దాడులు చేస్తున్నాయి. గత వారం రోజులలో ఇరాన్ ఏడు నౌకలపై దాడులు చేసిందని, ఈ దాడులలో 12 మంది సిబ్బంది చనిపోవడమో లేదా గాయపడడమో జరిగిందని అమెరికా ఆరోపించింది. ఇదిలావుండగా హౌతీలతో బాబ్ ఎల్- మందెబ్ జలసంధిని మూసివేయించాలని ఇరాన్ యోచిస్తోంది. అదే జరిగితే ఇంధన సరఫరాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది.

## చంద్రబాబు సానుభూతిపరులు

# సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు

- భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి
- ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ
- చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు

అమరావతి – సూర్యవాస్తవం

రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదలకు హేతుబద్ధత ఉండాలని, ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. దున్నపోతు మీద వాన పడినట్టు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. ఆక్వా రంగం ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని జగన్ తెలిపారు. చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని, చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఫీడ్ రేట్లు కేజీకి రూ.14 నుంచి 16కి ఎడాపెడా పెంచేశారని, ముష్టి వేసినట్టు కేజీకి రూ.2 తగ్గిస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రేట్లు పెంచితే పెంచేస్తారని... రేట్లు తగ్గితే తగ్గించరా అని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం 'అప్సడా' ఏర్పాటు చేశామని... సీడ్, ఫీడ్, మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించామని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక 'అప్సడా'ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్నామని, రొయ్యలకు మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశామని తెలిపారు. రైతుకు గిట్టుబాటు ధర తగ్గకూడదని చట్టం చేశామన్నారు. ఈరోజు కేజీ కౌంట్ రూ.230లు దాటని పరిస్థితి ఉందని చెప్పారు. ఆక్వా రైతులకు తాము 1.50కే యూనిట్ విద్యుత్ అందించామని, ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల సబ్సిడీ బకాయిలు చెల్లించామన్నారు. చంద్రబాబు ప్రతి అడుగు మోసమని విమర్శించారు. ఆక్వా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అని ప్రశ్నించారు.

## వైసీపీ హయాంలో వేసిన కేసులో

# చంద్రబాబుకు హైకోర్టులో ఊరట

- అమరావతి అసైన్డ్ భూముల కేసులో చంద్రబాబు, నారాయణలకు ఊరట
- అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరిగాయంటూ అప్పట్లో సీఐడీకి ఫిర్యాదు చేసిన ఆళ్ల
- ఆధారాలు లేవంటూ పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు




అమరావతి – సూర్యవాస్తవం

ఏపీ రాజధానిలోని అసైన్డ్ భూముల విషయంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు హైకోర్టులో ఊరట లభించింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఇరువురిపై సీఐడీ నమోదు చేసిన కేసును హైకోర్టు కొట్టివేసింది. అసైన్డ్ భూముల్లో అవకతవకలు జరిగాయంటూ 2021 ఫిబ్రవరి 24న వైసీపీ నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి సీఐడీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా ఏపీ అసైన్డ్ భూముల బదిలీ నిరోధక చట్టం, ఐపీసీ సెక్షన్ల కింద చంద్రబాబు, నారాయణపై గతంలో సీఐడీ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసింది. ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌కు ఎలాంటి ఆధారాలు లేవంటూ సీఐడీ నమోదు చేసిన కేసును హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ తీర్పుతో చంద్రబాబు, నారాయణ ఊరట పొందారు. మరోవైపు, వైసీపీ పాలనలో రాజకీయ కక్షతో కేసులు నమోదు చేశారని టీడీపీ నేతలు విమర్శిస్తున్నారు. హైకోర్టు తీర్పు తమపై వేసిన అన్ని ఆరోపణలను తిప్పికొట్టిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సంపాదకీయం

## వన్ నేషన్-వన్ ఎలక్షన్




భారత రాజకీయ యవనికపై అత్యంత భారీ మార్పులకు కేంద్ర ప్రభుత్వం వేదిక సిద్ధం చేస్తోంది. ఒకేసారి మూడు చారిత్రాత్మక సంస్కరణలను అమల్లోకి తెచ్చేందుకు చట్టసభల్లో ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి. వన్ నేషన్-వన్ ఎలక్షన్ , నియోజకవర్గాల పునర్విభజన , మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు కోసం పార్లమెంట్‌లో ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లులు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపురేఖలను సంపూర్ణంగా మార్చేయబోతున్నాయి. ఈ మూడు బిల్లుల కలయిక కేవలం ఎన్నికల సంస్కరణ మాత్రమే కాదు, ఇది భారత ఫెడరల్ నిర్మాణాన్ని, ప్రాతినిధ్య రాజకీయాలను సరికొత్త దిశకు తీసుకెళ్లే ఒక సుదీర్ఘ ప్రయాణం.దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు భారత ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని, శ్రమను భారీగా తగ్గించడమే లక్ష్యంగా తెస్తున్నారు. పార్లమెంటరీ సంయుక్త కమిటీ అంచనాల ప్రకారం.. నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు దాదాపు 7 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వల్ల నిలిచిపోయే అభివృద్ధి పనులకు విముక్తి లభిస్తుంది. అయితే, మధ్యలో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం పడిపోతే, అక్కడ కొత్తగా ఎన్నికయ్యే సభ కేవలం మిగిలిన కాలపరిమితి కి మాత్రమే పరిమితం అవుతుందనే ప్రతిపాదన ప్రాంతీయ పార్టీలలో కొంత ఆందోళన కలిగిస్తోంది. ఈ విధానాన్ని 2029 కల్లా పూర్తి స్థాయిలో అమల్లోకి తేవాలని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది.1971 జనాభా లెక్కల ఆధారంగా స్తంభింపజేసిన లోక్‌సభ స్థానాల పరిమితిని సవరించి, నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. దీని కోసం ప్రతిపాదించిన చట్టాల ప్రకారం.. లోక్‌సభ గరిష్ట స్థానాల సంఖ్యను 550 నుండి ఏకంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఎవరికీ అన్యాయం జరగకుండా యాభై శాతం సీట్ల ఫార్ములాను తీసుకు వచ్చింది. గతంలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కావాలంటే జనాభా లెక్కలు, పునర్విభజన పూర్తి కావాలనే నిబంధన ఉండేది. కానీ, తాజా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేసి, అందుబాటులో ఉన్న డేటా ఆధారంగానే మహిళా కోటాను తక్షణమే అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల రాబోయే 2029 సాధారణ ఎన్నికల నాటికి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీలలో 33 శాతం స్థానాలు మహిళలకే దక్కుతాయి. ఇది భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని క్రింది స్థాయి నుండి అగ్రస్థాయి వరకు అనూహ్యంగా పెంచే విప్లవాత్మక మార్పు కానుంది.ఈ మూడు మహా బిల్లులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. పునర్విభజన జరిగితేనే పెరిగిన సీట్లలో మహిళా రిజర్వేషన్లు పక్కాగా అమలవుతాయి, ఆ సీట్ల ఆధారంగానే వన్ నేషన్-వన్ ఎలక్షన్ నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ఈ స్థాయి భారీ రాజ్యాంగ సవరణలు కేవలం పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీతో సాధ్యం కాదు. దీనికి రెండు పద్ధతుల ప్రత్యేక మెజారిటీ తో పాటు కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం తప్పనిసరి. ప్రాంతీయ పార్టీలను ఒప్పించడం, దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడటం, ఒకేసారి దేశవ్యాప్తంగా ఈవీఎంల సరఫరా వంటి భారీ లాజిస్టికల్ సవాళ్లు కేంద్రం ముందున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. భారీగా ప్రభుత్వ ధనం వృథా తగ్గి.. ఖర్చులు కలిసి వస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని కూడా సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా అధికారులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమై ఉంటే పరిపాలనపై ప్రభావం పడుతుంది.. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే.. సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. దీంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు తరచూ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం కూడా తగ్గుతుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్లు ఒకేసారి వచ్చి ఓటింగ్ వేయడం వల్ల పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని లా కమిషన్ వెల్లడించింది.అయితే ఈ జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సహా ఇతర పార్లమెంటరీ ప్రొసీజర్లను కూడా సవరించాల్సి ఉంటుంది. దీని కోసం రాష్ట్రాల అంగీకారం కూడా కావాల్సి ఉంటుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అమల్లోకి వస్తే ప్రచారంలో జాతీయ అంశాలే అధిక ప్రాధాన్యత కలిగి ఉండి.. స్థానిక అంశాలు, సమస్యలు కనిపించకుండా పోతాయని ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా భయపడుతున్నాయి. దీనికి తోడు ఎన్నికల ఖర్చులో కూడా జాతీయ పార్టీలతో ప్రాంతీయ పార్టీలు పోటీపడాల్సి రావడం మరింత ఇబ్బందిగా ఉంటుందని భావిస్తున్నాయి. అయితే 2015లో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం.. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తే 77 శాతం మంది ప్రజలు ఒకే పార్టీ లేదా కూటమికి ఓటు వేయనున్నారని తేలింది. అసెంబ్లీకి పార్లమెంట్‌కు వేర్వేరుగా నిర్వహిస్తే ఒకే పార్టీని ఎన్నుకొనే అవకాశాలు 61శాతానికి తగ్గినట్లు వెల్లడైంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవి. ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దుకావడం, 1970 లో ఏడాది ముందే లోక్‌సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది. అయితే 1983 లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలీ ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చినా.. ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. 1999 లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తినా అది ఆచరణలోకి రాలేదు. 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ జమిలీ ఎన్నికల ఆలోచనను ప్రతిపాదించగా.. 2017 లో నీతి ఆయోగ్ కసరత్తు చేసింది. 2019 లో ఈ అంశంపై వివిధ పార్టీల నేతలతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయగా.. కాంగ్రెస్ సహా చాలా ప్రతిపక్షాలు హాజరు కాలేదు. అయితే 2022 లో జమిలీ ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధమేనని సీఈసీ సుశీల్ చంద్ర ప్రకటించారు. 2022 డిసెంబర్‌లో జమిలీ ఎన్నికలపై లాకమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాలను ఆహ్వానించింది.ఇవన్నీ దాటుకుని బిల్లులు చట్ట రూపం దాలిస్తే, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది సరికొత్త అధ్యాయం అవుతుంది. అయితే దీనికి సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ ను ఎన్డీఏ పెద్దలు ఇప్పటికే పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది.

# ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ పోస్టులు భర్తీ చేయండి



**- డా. ముచ్చుకోట సురేష్ బాబు, ఆంధ్రప్రదేశ్ విద్య పరిరక్షణ కమిటీ**

**అమరావతి - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఇంటర్ , డిగ్రీ కళాశాలలో జెఎల్, డిఎల్ భర్తీ చేయని లెక్చరర్స్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలి, కాంట్రాక్ట్ లెక్చరర్స్ రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించని రెగ్యూలరైజేషన్ ఆపాలి. నవ్యంధ్ర రాష్ట్రం వచ్చిన తర్వాత ఒక నోటిఫికేషన్ ఇచ్చారు అది చాలా లోపభూ యిష్టంగా ఉన్నది. ఎక్కువగా ఇంజినీరింగ్ ద్వారా వచ్చిన వారికి డిగ్రీ కాలేజీలో కంప్యూటర్ సైన్స్, అప్లికేషన్స్ లో కొలువులు దక్కాయి. ఎంసీఏ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌తో పీహెచ్డీ చేసిన వారికి కొలువులు దక్కలేదు. ఐదు సంవత్స రాలుగా జెయల్, డిఎల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఆంధ్ర రాష్ట్రంలో 22 వర్సిటీలో పీజీ పీహెచ్డీ చేసిన నాలుగు లక్షల మంది నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు, రెగ్యులర్ ప్రాతిపదికన ఇంటర్ డిగ్రీ కళాశాలలో చెప్పకుండా ఉండడం వల్ల ఆయా కళాశాలలో నాణ్యమైన విద్య అందడం లేదు, కాంట్రాక్ట్, గెస్ట్ ఫ్యాకల్టీ ల ద్వారా ఇంటర్, డిగ్రీ కళాశాలలో పాస్ అవుతున్న విద్యార్థులు ఆశించిన ఫలితాలు, ప్రతిభ సృజనాత్మ కత నైపుణ్యాలు కని పించడం లేదు. గతంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థులకు డాక్టర్ ఇంజనీరింగ్ సీట్లతో పాటు ఐఏఎస్ ఐపీఎస్ మరియు గ్రూప్ 1, గ్రూప్ 2, గజిటెడ్ స్థాయి పోస్టులు ఆ కాలం విద్యార్థులు సాధించగా , నేటి విద్యార్థులు ఎంటెక్, పిహెచ్డి చేసి సచివాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్, పోలీసు, ఎక్సైజ్ శాఖ లో పోలీసు ఉద్యో గాలకు, అటెండర్ కొలువుకు కుస్తీ పడుతున్నారు. ఈ రోజుల్లో పాస్ కావడం గొప్ప విషయంగా మారింది, దీనికి కారణం ప్రభుత్వం రెగ్యులర్ ప్రాతిపదికన ఇంటర్ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ పోస్టులు రెగ్యులర్ ప్రాతిపదికన చేపట్టక పోవడం. నేడు కాంట్రాక్ట్ గెస్ట్ లెక్చరర్ లతో పాఠాలు చెప్పించడం వలన నాణ్యమైన , సృజనాత్మక కలిగిన, నైపుణ్యం ఉన్న విద్యార్థులు తయారుకావడం గగన మైంది. ప్రభుత్వ ఇంటర్ , డిగ్రీ కళాశాలలో చదువుకోవడమే నామోషీగా ఫీల్ కావడం విద్యార్థులు వంతయింది, తల్లిదండ్రులు అందులో చేర్పించడానికి భయపడే పరిస్థితిని మనం చూస్తున్నాం. ఒకప్పుడు కేంద్ర విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ విశ్వవిద్యాల యాలలో సీటు రావడం అంటే ఏ జన్మలో చేసుకున్న అదృష్టంగా భావించే వారు. ఇప్పుడు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో గత నెలలో జరిగిన అడ్మిషన్లలో ఎంటెక్ కోర్సులో కేవలం రెండు సీట్లు భర్తీ, అలాగే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో అన్ని విభాగాల లో మూడు వందలకు పైగా సీట్లు ఖాళీ. స్కాలర్షిప్, ఫీజు రీబర్సుమెంట్ కేవలం ప్రభుత్వ కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో చదువు తున్న విద్యార్థు లకు వర్తిస్తుందని ప్రభుత్వం చెప్పింది, ఇక అనుబంధ ప్రయివేటు కళాశాల సీట్లు అడిగే వారే కరువయ్యారు. చాలా కళాశాలల్లో ఎంబిఏ, ఎంటెక్ కోర్సు లకు తరగతులు జరగడం లేదు. కళాశాలల్లో అధ్యాపకులు, ప్రిన్సిపాల్ లేకు న్నా అసలు కాలేజీ లేకున్నా అడిగే నాథుడు కరువయ్యారు. కళాశాలలు ఏండ్ల తరబడి మూసివేసి స్మశాన ప్రశాంతత ఉన్నా కాలెజీలకు గుర్తింపు ఇస్తున్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన కళాశాల లో పట్టుమని పదిహేను మంది సిబ్బంది లేరు. న్యాకు గుర్తింపు కలిగిన కళాశాలలో పది కంటే తక్కువ అధ్యాపకులు ఉంటున్నారు. నూతన విద్యా విధానం అంటే ప్రభుత్వ కళాశాలలను, విశ్వవిద్యాలయాలను బందలదొడ్డిగా చేయటమా, నీతిమాలిన ప్రభుత్వాలు అధ్యాపకులు లేకుండా నాణ్యమైన విద్యను అందించడం ఎలా సాధ్యపడు తుంది. కావున ఇప్పటికైనా ఎలాంటి ఆటంకాలు, అడ్డంకులు లేని, న్యాయపరమైన చిక్కులు లేని జెఎల్ , డిఎల్ ప్రభుత్వ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి రాష్ట్రంలో 8000 పైగా డాక్టరేట్ పట్టాను పొందిన నిరుద్యోగులకు, 900కు పైగా జేఆర్ఎఫ్ సాధించిన స్కాలర్స్ ,16 వేలమంది నెట్, సెట్ సాధించిన నిరుద్యోగులు, 3 లక్షల మంది పిజి, బిఇడి చేసిన నిరుద్యోగులు ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ డిగ్రీ కాలేజీ లెక్చలర్ కావడమే లక్ష్యంగా గల ప్రభుత్వ జెఎల్, డిఎల్ ఉద్యోగాల కోసం పది సంవత్సరాలుగా కళ్ళల్లో వత్తులు పెట్టుకుని ఎదురు చూస్తూ ఉన్న అత్యంత ఉన్నతమైన, గౌరవప్రదమైన, దేశ నవ నిర్మాణం లో పాలుపంచుకునే విద్యార్థులు తయారు చేసే లెక్చరర్స్ పోస్టుల కోసం పడిగాపులు కాస్తున్న నిరుద్యోగుల ఆశలు ఫలించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఉండాలి. అలాగే ఎలాంటి పరీక్ష రాయకుండా అడ్డదారిలో ,దొంగ సర్టిఫికెట్లు కొన్న కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయడం అనేది రాజ్యాంగ విరుద్ధం గజిటెడ్ స్థాయి పోస్టులను రెగ్యులరైజ్ చేయవద్దని 1975 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఉంది. అలాగే కేశవానంద భారతి కేసు, మినర్వా మిల్స్ కేసు, కర్ణాటక రాష్ట్రం కేసు ఇలా 18 కేసులు కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయొద్దని సుప్రీంకోర్టు జడ్జిమెంట్లు, మార్గదర్శకాలు ఉన్నాయనే విషయాన్ని ప్రభుత్వం తెలుసుకుని పని చేయాలి. .

# డీలిమిటేషన్ లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టాలి

**- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో రక్తపు సంతకాలతో పోస్టల్ కార్డుల ఉద్యమం**
**- "మహిళలకు 33శాతం రిజర్వేషన్ - డీలిమిటేషన్ సాకు వద్దు"**



**రాయదుర్గం - సూర్య వాస్తవం :** అఖిల భారత మహిళా సమాఖ్య - ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణం పోస్ట్ ఆఫీస్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.ఐ డబ్ల్యూ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పార్వతి ప్రసాద్ పద్మావతులు మాట్లాడుతూ ఈ శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే డీలిమిటేషన్ పేరుతో జాప్యం చేయకుండా మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే ప్రవేశపెట్టి, చట్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రక్తపు సంతకాలతో పోస్టల్ కార్డుల ద్వారా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ కి రక్తపు సంతకాలతో ఉత్తరాలు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని, తమ రక్తంతో సంతకాలు చేసిన పోస్టల్ కార్డులను పోస్ట్ చేశారు. "మహిళల రాజకీయ భాగ స్వామ్యం కోసం వెంటనే చట్టం తీసుకురావాలి" అంటూ నినాదాలు చేశారు. 30 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లును ఇక ఆలస్యం చేయకుండా ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదించాలని కోరారు. డీలిమిటేషన్ పేరుతో మళ్లీ 10-15 సంవత్సరాలు వాయిదా వేయడం మహిళలకు చేస్తున్న అన్యాయమని తెలిపారు. మహిళలు జనాభాలో సగం ఉన్నారు. కానీ పార్లమెంటు, అసెంబ్లీల్లో వారి ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. అందుకే 33% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మహిళా



సమాఖ్య నాయకురాలు జైనబి రేష్మ లింగమ్మ లలితమ్మ నిర్మలమ్మ స్వప్న సోలహ గౌసియా కోమల ప్రియ తదితరులు పాల్గొన్నారు. మహిళల హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని నాయకురాళ్లు తెలిపారు.

# నాణ్యమైన ఆహారం, పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- అంగన్‌వాడీ కేంద్రాలు, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఆకస్మిక తనిఖీ**
**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ఆహార కమిషన్ సభ్యులు హెచ్చరిక**





**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి బుధవారం మడకశిర, రొల్ల, అమరాపురం మండలా ల్లోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్, విద్యార్థులకు, గర్భిణులకు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మడకశిరలోని చిపులేటి -2 అంగన్ వాడీ కేంద్రం, రొల్ల మండలంలోని కల్లురప్పం అంగన్ వాడీ కేంద్రం, రొల్ల కేజీబీవీ, మరియు అమరాపురం గురుకుల పాఠశాలలను సందర్శించారు. చీపులేటి, కల్లురప్పం అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణు లకు పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం నిల్వలను ఆయన తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింత లకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని, హాజరు శాతాన్ని మెరుగుపరచాలని అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలను ఆదేశించారు. ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.

**రొల్ల కేజీబీవీ తనిఖీ...**

రొల్ల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లోని వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి, ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందుతుందా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల ప్రత్యేకాధికారి కి సూచించారు.

**అమరాపురం గురుకుల పాఠశాల సందర్శన...**

అమరాపురం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు నాణ్యమైనవి వాడాలని, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఇ. లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఆహార ధాన్యాల పంపిణీలో గానీ, మధ్యాహ్న భోజన పథకం అమలులో గానీ ఎటువంటి నిర్లక్ష్యం వహించినా, అవినీతికి పాల్పడినా సంబంధిత అధికారులపై, సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో లో డిఎస్ఓ వంశీ కృష్ణ రెడ్డి,సివిల్ సప్లైస్ డిఎం రాజు నాయక్, ఐసిడిఎస్ పిడి ప్రమీల, సమగ్ర శిక్ష జి సి డి వో అనిత,మిడ్ డే మీల్స్ ఎడి వినయ్ మోహన్, తహశీల్దార్ ముకుంద, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, రెవెన్యూ మరియు ఆహార సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనంత జెడ్పీకి ఎట్టకేలకు రెగ్యులర్ డిప్యూటీ సీఈఓ రాక

**- డిప్యూటీ సీఈఓగా కృష్ణమూర్తి నియామకం**
**- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ రాష్ట్ర ప్రభుత్వం**



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం** : ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయానికి ఎట్టకేలకు రెగ్యులర్ డిప్యూటీ సీఈఓ రానున్నారు. రెగ్యులర్ డిప్యూటీ సీఈఓగా జి.కృష్ణ మూర్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమిం చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

**గ్రూప్ -3 నుంచి ఉద్యోగ ప్రస్థానం మొదలు..**

ఉమ్మడి కర్నూలు జిల్లా నంద్యాల చెక్ పోస్ట్ కు చెందిన కృష్ణమూర్తి గ్రూప్ -3 విజేతగా నిలిచారు. అక్కడి నుంచి అదే జిల్లాలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా సేవలు అందించారు. అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2020 జనవరిలో ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి పొందారు. తొలి పోస్టింగ్ కడప జిల్లా సింహాద్రిపురం ఎంపీడీఓగా, అక్కడి నుంచి పులివెందుల ఎంపీడీఓగా బదిలీ అయ్యారు. ఎక్కడ పని చేసినా తనకంటూ ప్రత్యేకత చాటారు. మృధుస్వభావిగా పేరున్న ఆయన.. అటు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, ఇటు ప్రజలతోనూ స్నేహపూర్వకంగా మసలుకుంటారని పేరుంది.

**డీడీఓగా ఉద్యోగోన్నతిపై..** డీడీఓగా ఇటీవల మరోసారి ఉద్యోగోన్నతి పొందిన కృష్ణమూర్తిని అనంతపురం డిప్యూటీ సీఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మూడు, నాలుగు రోజుల్లో ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

## జర్నలిస్టుల ఆమరణ దీక్షకు తాత్కాలిక బ్రేక్.....!

**- త్వరలో ఎన్నికలు జరుపుతాం...!**
**- కలెక్టర్ ఆదేశానుసారం అండ్ పి ఆర్ ఏడి హామీ**
**- దీక్షను తాత్కాలికంగా విరమించుకుంటాం**
**- హామీ నెరవేరని పక్షంలో మళ్లీ ఆమరణ నిరాహార దీక్ష చేపడతాం**
**- సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు**





**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం** : అనంతపురంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు వెంటనే నిర్వహించా లని డిమాండ్ చేస్తూ సీనియర్ జర్నలిస్టులు మూడు రోజులుగా రిలే దీక్షలు నిర్వహించిన సంగతి విధితమే. మూడు రోజులైనా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడంతో బుధవారం నాడు ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్నికల ప్రక్రియను చేపడతామని హామీ ఇచ్చారు. నాలుగవ రోజు జర్నలిస్టులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కు రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణతో పాటు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ స్పందించారు. తక్షణం ఎన్నికలు జరిపేలా తగిన చర్యలు తీసు కోవాలని ఐ అండ్ పి ఆర్ ఏడి బాల కొండయ్యకు ఆదేశించారు. కలెక్టర్ ఆదేశానుసారం ఎన్నికలు నిర్వహిస్తామని దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు ఏడి హామీ ఇవ్వడంతో దీక్షను తాత్కాలికంగా విర మించుకున్నారు. ఈనెలాఖరులోగా హామీ నెరవేరని పక్షంలో మళ్లీ ఆమరణ నిరాహార దీక్షలకు పోతామని సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు, రవి, రామ్మూర్తి, త్యాగరాజు, క్రైమ్ రిపోర్టర్ రమేష్, కుమార్, భాస్కర్, హరికృష్ణ , కుల్లాయప్పలు స్పష్టం చేశారు. ఈ దీక్షలకు పలువురు సీనియర్ జర్నలిస్టులు కుల, ప్రజా సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు.

## స్వాతంత్ర్య సమర యోధురాలు దుర్గాబాయి దేశ్ ముఖ్ 117వ జయంతి




**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో స్వాతంత్ర్య సమర యోధురాలు దుర్గా బాయి దేశ్ ముఖ్ 117వ జయంతి పెన్షనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి,కోశా ధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమం లో ముందుగా దుర్గా బాయి దేశ్ ముఖ్ చిత్ర పటానికి కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ వీరు భారత దేశ స్వతంత్ర సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి, సామాజిక కార్యకర్త చైన్నై, హైదరాబాద్లో ఉన్న ఆంధ్ర మహిళా సభల ను ఆమె స్థాపించింది.ఆమె భారత రాజ్యాంగ సభ,భార త దేశ ప్రణాళిక సంఘ స భ్యురాలు.ఆమెను భారత దేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా పిలిచేవారు.ఆ మె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొ దటి చైర్ పర్సన్ గా వ్యవ హరించారు. వీరికి 1975 లో పద్మ విభూషన్ బిరుదుల ను ఇచ్చారు.ఆంధ్ర విశ్వ వి ద్యాలయం నుండి గౌరవ డా క్టరేట్ పొందారు.1971లో నెహ్రూ లిటర సి అవార్డ్(వ యోజన విద్యా సేవలకు గుర్తింపుగా వచ్చిందని కోశాధి కారి జెన్నే కుల్లాయిబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ షైక్షా వళి,కోశాధికారి జెన్నే కుల్లా యిబా బు,నారాయణరెడ్డి,చెన్నా రె డ్డి,నారాయణ శెట్టి, హస్సన్ అహమ్మద్, మద్దులేటి, ఓబు లేసు, నరసింహులు తదిత రులు పాల్గొన్నారు.

## జల సంరక్షణ పనుల్లో అనంత ప్రగతి..
# ఉరవకొండలో మందగమనం





**అనంతపురం/ ఉరవకొండ - సూర్య వాస్తవం ప్రతినిధి:** జిల్లాలో రూ. 149 కోట్ల భారీ అంచనాతో చేపట్టిన వివిధ నీటి సంరక్షణ మరియు అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 3,351 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు రూ. 102 కోట్ల విలువైన 3,220 పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. మిగిలిన పనులు ప్రస్తుతం వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. 14 మండలాల్లో 100శాతం పనులు పూర్తి జిల్లాలోని మొత్తం 32 మండలాల్లో వందశాతం పనులు పూర్తయ్యాయి. ఇందులో ప్రధానంగా: ఆత్మకూరు, బొమ్మనహాళ్, గుత్తి, గుంతకల్లు, కంబదూరు నార్పల, పామిడి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, రాప్తాడు,శింగనమల, తాడిపత్రి, విడపనకల్లు, యాడికి తదితర మండలాలు 100% లక్ష్యాన్ని చేరుకున్నాయి. మరో 12 మండలాలు 91శాతం నుండి 98శాతం పనులతో పూర్తి కావడానికి అంచనాల్లో ఉన్నాయి. ఉరవకొండ, అనంత అర్బన్ వెనుకబాటు ?కొన్ని ప్రాంతాల్లో పనుల వేగం ఆశించిన స్థాయిలో లేదు. అనంత అర్బన్ పరిధిలో మంజూరైన 6 పనులలో కేవలం 4 మాత్రమే పూర్తయ్యాయి. ఉరవకొండ మండలం 81.7 శాతంతో వెనుకబడి ఉంది. యల్లనూరు, అనంత గ్రామీణం, రాయదుర్గం, బెళుగుప్ప మండలాల్లోనూ ఇదే తరహా మందగమనం కనిపిస్తోంది.

**పెరిగిన భూగర్భ జలాలుం**

ఈ పనుల వల్ల జిల్లాలో సానుకూల ఫలితాలు కనిపిస్తున్నాయి. ముందస్తు నీటి సంరక్షణ చర్యల కారణంగా, గత మే నెలలో 14.33 మీటర్లుగా ఉన్న భూగర్భ జలమట్టం.. జూన్ నాటికి 12.53 మీటర్లకు పెరిగింది (భూగర్భ జలాలు పైకి వచ్చాయి), ఇది వేసవి తర్వాతి కాలంలో రైతులకు, ప్రజలకు ఎంతో ఊరటనిచ్చే అంశం.

**జలధార'తో కురగానపల్లి చెక్ డ్యాంకు మహర్దశ.. వంద రోజుల లక్ష్యం పూర్తి!**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద రోజుల 'జలధార' కార్యక్రమం నార్పల మండలంలో సత్ఫలితాలను ఇస్తోంది. జలవనరులు, డ్వామా శాఖల సంయుక్త సారథ్యంలో మండల పరిధిలోని కురగానపల్లి చెక్ డ్యాం పునరుద్ధరణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ 6న యాడికిలో శ్రీకారం చుట్టిన ఈ వంద రోజుల లక్ష్యం బుధవారంతో ముగియగా, అధికారులు నిర్దేశిత పనులను కొలిక్కి తెచ్చారు. రూ. 1.5 లక్షలతో చెక్ డ్యాం నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా ఒక మీటరు ఎత్తును పెంచారు.

**పూడికతీత అండ్ కంపచెట్ల తొలగింపు:** డ్యాంలో పేరుకుపోయిన 788 క్యూబిక్ మీటర్ల పూడికను తీయడంతో పాటు, 703 చదరపు మీటర్ల మేర అడ్డంగా పెరిగిన కంపచెట్లను పూర్తిగా తొలగించారు.

**వ్యయం:** ఈ పనులన్నింటి కోసం దాదాపు రూ. 1.5 లక్షల నిధులను వెచ్చించారు.

**రైతన్నలకు లబ్ధి.. భూగర్భ జలాల పెంపు:** ఈ ఆధునీకరణ వల్ల వర్షం వస్తే ఏకంగా 7.8 లక్షల లీటర్ల నీరు నిల్వ ఉండటానికి అవకాశం ఏర్పడింది. దీని ద్వారా గ్రామానికి చెందిన 11 మంది రైతులకు పండించే 45 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు గణనీయంగా పెరగడానికి ఈ చెక్ డ్యాం ఎంతగానో దోహదపడనుందని స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్ఐఆర్ గడువు పెంపు..ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**- మండల, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు ప్రత్యేక దృష్టి సారించాలి**
**- అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు ఎస్ఐఆర్పై విస్తృత అవగాహన కల్పించాలి: ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం** : ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గడువును ఎన్నికల సంఘం ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, ఈ అవకాశాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకునేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలతో నిర్వహించే సమావేశాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని విస్తృతంగా చర్చించాలని సూచించారు. ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమ ర్పించని అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించి ఫారాలు పూర్తి చేయించేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవ చూపాలని కోరారు. ఈ నెల 24వ తేదీ వరకు బీఎల్వోలు ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తున్నందున, ప్రతి ఇంటికి చేరుకుని ఇంకా ఫారాలు సమర్పించని అర్హులైన ఓటర్లతో సంప్రదించి ప్రక్రియను పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఒక్క అర్హతఓటరు కూడా జాబితాకు దూరం కాకుండా అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని కూడా పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

## విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి....

**- విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం...**
**- రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎం.ఏ షరీఫ్**



**అనంతపురం- సూర్య వాస్తవం** : విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేసిందని అలాగే గతంలోఎన్నడులేనివిధంగా విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ తెలిపారు. జిల్లా పర్యటన భాగంగా గార్లదిన్నె మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. అలాగేపాఠశాలప్రాంగణమంతా కలియతిరిగి భోజనం వసతి ఏర్పాట్లు విద్యార్థుల విశ్రాంతి గదుల నిర్వహణ పరిస్థితులు, విద్యాబోధనల గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, విద్యాభ్యాసం ఎలా ఉందోతెలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు నూతనంగావిశ్రాంతి భవన గదులను ఏర్పాటు చేయాలనిప్రస్తుతంవిద్యాభ్యాసం చక్కగా కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారులు ఎంఏ షరీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నదని, ముఖ్యంగా స్వయం ఉపాధి అవకాశాల కల్పనమసీదులో ఇమాములు, మౌజన్లకుగౌరవవేతనాలు వంటి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే విద్యకుపెద్దపీట వేసిందని విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఇప్పటినుండే ఇష్టపడి కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం, విద్యాభివృద్ధికొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకు న్నదని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం, ఉచిత విద్య అవకాశాలు, పేద విద్యార్థులకు తగినంతగా ప్రోత్సాహకాలు అందించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్వాహకులతోమాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాలలో ఇంకా మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకో వాలని దీనికై తన వంతుగా నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామన్నారు. నాణ్యమైన విద్య భోజనం ఇతర వసతుల కల్పనలోనిర్లక్ష్యం వహించరాదని సూచించారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులు జరిపించాలని విద్యాభివృద్ధికి విలువైన పథకాలు అందించడం జరుగు తున్న తరుణంలో అర్హులందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుత మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే భోజనశాల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాల సంస్థ అధ్యక్షులు గౌస్ మోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్ల ముందున్న అభివృద్ధిని కాదనే ధైర్యం వైకాపా నేతలకు ఉందా?

**- ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు**




**రాయదుర్గం - సూర్య వాస్తవం :** కూటమి ప్రభుత్వ పాలనపై బురదచల్లి, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైకాపా నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విమర్శించారు. రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో వైకాపా నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశాలు "దయ్యాలు వేదాలు వల్లించినట్లు" ఉన్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ల ముందే కనిపిస్తున్నప్పటికీ వాటిని కాదని మాట్లాడటం వైకాపా నేతల బరితెగింపుకు నిదర్శనమన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులపై కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని, అయితే చంద్రబాబు నాయకత్వంలో 2014--19 ప్రభుత్వంలో రూ.12,441 కోట్లు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.12,484 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. మొత్తంగా చంద్రబాబు నాయకత్వంలో ఏడేళ్ల కాలంలో సీమ సాగునీటి ప్రాజెక్టులపై దాదాపు రూ.27 వేల కోట్లు వెచ్చించినట్లు గణాంకాలతో వివరించారు. రాయలసీమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ రూ.4.44 లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుతో సీమలో అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తోందన్నారు. వీటి ద్వారా స్థానికంగా 2.76 లక్షల మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చంద్రబాబు నాయకత్వంలో మినహా ఇక ఏ ప్రభుత్వంలో కూడా జరగలేదని స్పష్టం చేశారు. సాగునీటి రంగాన్ని నిర్లక్ష్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్, ఆయన పార్టీ నేతలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. అలగనూరు, ఫించ, శ్రీశైలం, తుంగభద్ర వంటి కీలక ప్రాజెక్టుల గేట్లకు కనీస గ్రీసు కూడా వేయించలేని దౌర్భాగ్య పాలన అందించిన జగన్ నాయకత్వంలో పనిచేయడానికి ఆ పార్టీ నాయకులు సిగ్గుపడాలన్నారు. తన సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 38 మంది ప్రాణాలు కోల్పోయినా జగన్‌లో బాధ్యతాయుత స్పందన కనిపించలేదని ఆరోపించారు. రాయలసీమ సాగునీటి అంశాలపై నెల్లూరులో ఇటీవల జరిగిన ఆ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో స్వయానా వైకాపా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డే తమ పాలన పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన విషయాన్ని కాలవ గుర్తు చేశారు. ప్రజల ముందు కనిపిస్తున్న వాస్తవాన్ని ఎవరైనా అంగీకరించి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. గత ఏడాది భారీ వరదలకు తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోతే ఏడాది తిరగకముందే 33 కొత్త గేట్లను పూర్తిస్థాయిలో అమర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రాయలసీమ ప్రగతికి కట్టుబడి పనిచేస్తున్న చంద్రబాబు నాయకత్వానికి సీమ ప్రజలంతా అండగా నిలవాలని కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# నాకే కథలు చెప్తారా...!

**-ఉద్యోగాలు సక్రమంగా చేయండి..**
**-కళ్ళు తెరిచి రికార్డులు పరిశీలించండి..**
**-ఐసిడిఎస్ పిడి సిడిపిఓ సూపర్వైజర్లకు ఏపీ కమిషన్ సభ్యుడి క్లాస్**
**-ప్రభుత్వ నిబంధనాలను పాటించాలి కదా..**
**- మడకశిర, రొళ్ళ మండలాల్లో ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి తనిఖీలు**
**- అంగన్వాడి ఆకస్మిక తనిఖీల్లో బయటపడ్డ కోడిగుడ్ల కాంట్రాక్టర్ల బాగోతాలు**






**శ్రీ సత్య సాయి బ్యూరో- సూర్య వాస్తవం:** రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఈ లక్ష్మిరెడ్డి రెండు రోజులుగా శ్రీ సత్య సాయి జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు కస్తూరిబాగా గాంధీ పాఠశాలలు ప్రభుత్వ హాస్టల్లో తనిఖీ చేస్తున్నారు.. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాంట్రాక్టర్లు సరఫరా చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతను పరిశీలిస్తున్నారు అయితే మొట్టమొదట అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు ప్రధానంగా కోడిగుడ్లలో నాణ్యత ప్రమాణాలు లోపించినట్లు స్పష్టంగా ఆయనకు కనిపించింది ఒక గుడ్డు బరువు 50 గ్రాములు ఉండాల్సి ఉండగా ఒక్కటంటే ఒక్కచోట కూడా 40 గ్రాములకు లోపల కోడిగుడ్డు బరువు ఉండడంతో ఆయన తీవ్ర అసహనానికి గురయ్యారు మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి కదిరి నియోజకవర్గంలో పర్యటించారు బుధవారం మడకశిర నియోజకవర్గం మడకశిర అమరాపురం రొల్ల మండలంలో పర్యటించి అంగన్వాడి కేంద్రాలు కేజీబీవీ పాఠశాల అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ను తనిఖీ చేశారు. ఫుడ్ కమిషన్ సభ్యుడి ఆకస్మిక తనికెల్లో కోడిగుడ్లను సరఫరా చేసే కాంట్రాక్టర్ల అవినీతి అక్రమాల బాగోతాలు ఒక్కొక్కటిగా ఆయన కళ్ళకు కట్టినట్టు కనిపించడంతో వారిపైన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు ప్రతినెల నాలుగుసార్లు కోడిగుడ్లను సరఫరా చేయాల్సి ఉండగా కేవలం నెలలో ఒక్కసారి తప్ప రెండుసార్లు మాత్రమే కోడిగుడ్లను సరఫరా చేసి నెలలో నాలుగుసార్లు రవాణా చేశామని కాంట్రాక్టర్లు బిల్లులను డ్రా చేస్తున్నారని విషయాన్ని కనుగొన్నారు ఈ విషయం పైన ఐసిడిఎస్ పీడీ ప్రమీలను పిలిపించి మీరు ఏం చేస్తున్నారు కాంట్రాక్టర్లు ఇస్తాను సారం వ్యవహరిస్తుంటే పర్యవేక్షించాల్సింది పోయి కళ్ళు అప్పగించి ప్రేక్షకపాత్ర చూస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడిగుడ్లకు రంగులు వేయకుండా సరఫరా చేస్తే అవి బ్లాక్ మార్కెట్కు తరలిపోయే అవకాశాలు ఉన్నాయని అన్నారు తాను రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల అంగన్వాడీ కేంద్రాలను కేజీబీవీ పాఠశాలలను ప్రభుత్వ హాస్టలను తనిఖీ చేశాను కానీ సత్యసాయి జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు ఇంత దరిద్రంగా ఉన్నాయని ఊహించలేదని అసహనం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో వర్కర్లు రాస్తున్న రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న పౌష్టికాహారం పై సూపర్వైజర్లు అంగన్వాడీ వర్కర్లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యం కోసం ఖర్చు పెడుతున్నప్పటికీ అమలులో మాత్రం ఎన్ని లోపాలు ఉన్నాయన్నారు. రొల్ల ప్రభుత్వం హైస్కూల్ను తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూచారు అయితే అక్కడ కోడిగుడ్ల పైన కాంట్రాక్టర్లు రంగులు వేయకపోవడంతో ఎంఈఓ, హెడ్మాస్టర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని మధ్యాహ్నం భోజన పథకం అసిస్టెంట్ డైరెక్టర్ వినయ్ మోహన్ కు ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి ఆదేశాలు జారీ చేశారు...

**రాజకీయ నాయకులు మంచివాళ్లే...**
**ఇలాంటి కాంట్రాక్టర్లను రాష్ట్రంలో ఎక్కడ చూడలేదు**

పార్టీ కోసం పనిచేసిన నాయకులు కార్యకర్తలకు లేక పార్టీ మీద అభిమానం ఉన్న వారికో రాజకీయ నాయకులు( ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు) వివిధ కాంట్రాక్టులను ఇవ్వడం సర్వసాధారణం రాజకీయ నాయకులు మంచివారే కానీ.. కాంట్రాక్టు పనులు తీసుకున్న తర్వాత ఆ కాంట్రాక్టర్లు పనులు ఇచ్చిన నాయకులకు మంచి పేరు తీసుకురావాలని ఉద్దేశం ఏ కోశానా ఉండదని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు లక్ష్మి రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ప్రధానంగా కోడిగుడ్లను సరఫరా చేసే కాంట్రాక్టర్లను ఉద్దేశించి లక్ష్మిరెడ్డి ఈ విధంగా మాట్లాడి అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభశిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన కోడిగుడ్లు అందకపోవడంపై తీవ్ర అసహనానికి గురయ్యారు. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా కోడిగుడ్లను సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లు వారి ఇష్టానుసారం వ్యవహరిస్తూ ఉండటాన్ని సంబంధిత శాఖల అధికారులు కూడా సమర్థించడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు ప్రభుత్వ ఆదేశాలను కాంట్రాక్టర్లు అనుసరించి మసలుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# శాశ్వత తాగునీటి పరిష్కారం దిశగా అడుగులు

**- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**





**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాబోయే రోజుల్లో రాయదుర్గం పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకును బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేసవిలో పట్టణ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకుని స్థానికంగానే స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో పట్టణం లోని 15 ప్రాంతాల్లో బోర్లు, నీటి ట్యాంకులు, మోటార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏడు ప్రాంతాల్లో పాత బోర్లను మరమ్మతు చేసి కొత్త ట్యాంకులు ఏర్పాటు చేయగా, మరో ఎనిమిది ప్రాంతాల్లో కొత్త బోర్లు, మోటార్లు, ట్యాంకులను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పనుల కోసం రూ.19.40 లక్షల మున్సిపల్ నిధులు వినియోగించినట్లు తెలిపారు. అదేవిధంగా, ప్రభుత్వం మంజూరు చేసిన అమృత్--2 పథకం కింద 78కోట్లతో పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రాబోయే 20 సంవత్సరాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం కల్పించేలా మౌలిక సదుపాయాలు విస్తరింప చేస్తున్నామని చెప్పారు. అమృత్--2 పనులు పూర్తయితే రాయదుర్గం పట్టణ ప్రజలకు రాబోయే 20 ఏళ్ల పాటు తాగునీటి సమస్య తలెత్తదని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా,గాజుల వెంకటేశులు, గుద్దిటి లోకేష్,రావుత్ రాజశేఖర్,మల్లికార్జున,ఆనంద్, అన్నే బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన జనసేన నేత గౌతమ్ కుమార్



**అమరావతి/ ఉరవకొండ - సూర్య వాస్తవం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళికా శాఖా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అమరావతి వెలగపూడి సచివాలయంలోని వారి చాంబర్‌లో జనసేన పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రికి గౌతమ్ కుమార్ శాలువా కప్పి స్వామి వారి ప్రతిమ అందించి, సత్కరించారు.

**అనంతరం ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చ:**

ఈ భేటీలో ముఖ్యంగా ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి పనులు, పెండింగ్ ప్రాజెక్టులు మరియు స్థానిక ప్రజా సమస్యలపై వారు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు.అని గౌతమ్ కుమార్ వెల్లడించాడు.

# సొంత నిధులతో మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మించిన ఘనత ఎమ్మెల్యే కందికుంటదే

**- తెదేపా పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్**



**కదిరి - సూర్యవాస్తవం :** నాడు మైనార్టీ ఫంక్షన్ హాల్ శిథిలావస్తలో ఉన్న సమయంలో ప్రభుత్వ నిధులు కేటా యింపులు లేక సగ నిర్మాణంలో అలసత్వం వహిస్తున్న సమయంలో మైనార్టీల సంక్షేమం కోరి అధికారం లేకున్నా తన సొంత నిధులతో మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం లక్షల రూపాయలను వెచ్చించిన ఘనత నాటి కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ప్రస్తుత కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని గజ్జల రెడ్డిపల్లి బైపాస్ రోడ్డులో గల మైనార్టీ ఫంక్షన్ హాల్ గురించి కొంతమంది పని లేకున్నా పనిగట్టు కుని విమర్శించారని పేర్కొన్నారు. ముఖ్యంగా వారికి తెలియని విషయాన్ని తెలియజేస్తూ ...నేడు మైనార్టీ ఫంక్షన్ హాల్ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో హత్యఆధునిక పరికరాలతో కొత్త సొభగుల తో తీర్చిదిద్దు కుంటుందని తెలిపారు, ఈ సందర్భంగా కొంతమంది పనిలేని వారు వనికట్టుకొని ఎమ్మెల్యే పై విమర్శలు ఝులిపిస్తు న్నారని విమర్శించారు, రానున్న కాలంలో వారికి కనువిప్పు కలిగేలా మైనార్టీ ఫంక్షన్ హాలును మరింత సుందరంగా తీర్చిదిద్దే తరుణం ఆసన్నమైందిని ఉద్ఘాటించారు, అనవసరంగా మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులు సైతం ముక్కున వేలు వేసుకునే సందర్భం అతి తొందరలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నిర్వాహక కార్యదర్శి ఖాసిం, మాజీ కౌన్సిలర్ మహబూబ్ భాష, క్లస్టర్ ఇం చార్జి మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు ఇమ్రాన్ కైఫ్, పండిత టోపీ, జావిద్, కాంట్రాక్టర్ పెద్దిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పీఏసీ కమిటీ సభ్యుడు రాజకీయ దురంధరుడు**

# మాజీమంత్రి ముద్ర గడ పద్మనాభం మృతికి సంతాప సభ

**- నివాళులర్పించిన గుత్తి వైఎస్ఆర్సిపి నాయకులు**



**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి కాపు నేతలు ఉభిచర్ల నారాయణ స్వామ రంగ ప్ర సాద్ రాయల్ అధ్యక్షతన గురువారం గుత్తి పట్టణం ఆర్/బి బంగ్లాలో ఆయనకు సంతాప సభ నిర్వహించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన గుత్తి వైఎస్ఆర్సిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి టౌన్ కన్వీనర్ కప్పల బండ మధుసూదన్ రెడ్డి మాజీ కన్వీనర్ హుసేన్ పీరా, మాజీ కౌన్సిలర్లు వాల్మీ కి శివరాం రమేష్ రెడ్డి, వరదరాజులు, హమాలి రామాంజి, నాయకులు కలగట్ల రాము, ఎస్సిసెల్ కన్వీనర్ మల్లి కార్జున,నూర్ నాయక్,హరి బాబు,అరుణకుమార్,నెమ తబాద్ రఘునాథ్ రెడ్డి,జ క్కాలచెరువు గోపాల్, జక్కం దేవవారం, పోలీస్ అబ్దుల్, ఇంతియాజ్, హుసేన్ బాషా, వరగడ్డి షేక్షవలి, పూల మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# ఈఓ శివమూర్తికి ఘన సన్మానం



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి మేజర్ పంచాయతీ కార్యదర్శి(ఈ ఓ)ను బాసర విజన్ ఇండియా ప్రైవేట్ సేవాసంస్థ వారు మర్యాద పూర్వకంగా బుధవారం కలసి పంచాయతీ కార్యాల యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర భావసార క్షత్రియ యువజన సంఘం అధ్యక్షు డు ఉత్తర్కర్ మంజునాథరావు మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయం పరిధి లోని ప్రాంతాలలో నిరంతరం మా సంఘం సేవాదృక్పథంతో పలు ప్రజా సేవా కార్యక్రమాలను చేస్తుంటామని అవసరం ఏర్పడినప్పుడు మాకు తెలియజేస్తే మాసంఘం సభ్యులు పాల్గొని చేయూత సహాయం చేయగలరని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మంజునాథ రావు నాగార్జున హరీష్ ఖాదర్ బాషా జగన్నాథరావు, మహేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కీళ్లవాతం బాధితులకు నిపుణుల వైద్య సేవలు



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం :** స్థానిక హోమస్ పేటలోని శ్రీ సాయి డయగ్నోస్టిక్ సెంటర్‌లో బుధవారం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ రుమటాలజిస్ట్ డాక్టర్ సృజన క్యాబిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల మూడో బుధవారం ఇక్కడ రుమటాలజీ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. కీళ్లవాతం, రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎస్ఎల్ఈ వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే అదుపులో ఉంచవచ్చని చెప్పారు. సుదూర ప్రాంతాలకు వెళ్లలేని రోగులకు స్థానికంగా నిపుణుల సేవలు అందించడం లక్ష్యమన్నారు. అలాగే మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ విశ్వకుమార్ ప్రతి నెల రెండో బుధవారం వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారిని దర్శించుకున్న వైసీపీ మున్సిపల్ విభాగం అధ్యక్షులు



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం :** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని బుధవారం వైఎస్సార్ జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షులు వల్లంబాయి హృషికేశవ రెడ్డి దర్శించుకున్నారు వీరికి మఠం యాజమాన్యం ప్రత్యేక స్వాధం పలికి తీర్థప్రసాదనం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మైదుకూరు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, దగ్గరుండి అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. ఆయన వెంబడి బడిగించల జనార్ధన్, గాజ శ్రీనివాసులు, అఖిల్ రెడ్డి, సుబ్బారావు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల మంద బీభత్సం.. వ్యక్తులకు గాయాలు

### - గండి రోడ్డులో ఘటన.. గంగన్న ఆసుపత్రికి తరలింపు



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె పట్టణంలోని స్థానిక గండి రోడ్డులో మంగళవారం సాయంత్రం ఆవుల మంద తోసెలాడుకుంటూ ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో అక్కడ ఉన్న వ్యక్తులు, ఓ ఆటోను ఢీకొన్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన గంగన్న గాయపడగా, స్థానికులు వెంటనే స్పందించి ఆయనను చికిత్స నిమిత్తం వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనలో ఆటోకు కూడా స్వల్ప నష్టం జరిగినట్లు తెలిసింది. ప్రమాదం కారణంగా కొంతసేపు గండి రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానికులు అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. పట్టణ ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

## 18వ తేదిన ఆంధ్ర హాస్పిటల్స్, మహేష్ బాబు ఫౌండేషన్ వారి వైద్య శిబిరం

**నరసరావుపేట - సూర్య వాస్తవం :** ఆంధ్ర హాస్పిటల్స్,మహేష్ బాబు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చిన్నపిల్లల గుండె ఆపరేషన్లకు సంబంధించిన వైద్యశిబిరం పల్నాడు జిల్లా కేంద్రం అయిన నరసరావుపేట పట్టణంలో మొదటిసారిగా ఈ నెల 18 వ తేదీ శనివారం ఉదయం నిర్వహించనున్నామని కృష్ణ సీనియర్ అభిమాని ఫరూక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర హాస్పిటల్స్ డాక్టర్ లింగస్వామి పాల్గొని అవసరమైన వారికి గుండె పరీక్షలు నిర్వహిస్తారు. కేవలం ఈ ఒక్కసారి మాత్రమే కాకుండా ప్రతినెల మూడో శుక్రవారం రోజున స్థానిక పల్నాడు రోడ్ లో ఉన్న నాగసరపు రామారావు కాంప్లెక్స్ వెనక సందులో ఉన్న శ్రీ త్రికోటేశ్వర స్కాన్ సెంటర్ నందు వైద్య శిబిరం నిర్వ హిస్తారని తెలిపారు. కావున అప్పుడే పుట్టిన పిల్లల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లల వరకు గుండె సంబంధిత సమస్యలు ఉన్న వారు సంప్రదించవలసినదిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఫారూఖ్ బాబు మరియు అభిమాన సంఘం సభ్యులు నబీబాజీ, నాగేశ్వరరావు, థామస్, పిచ్చి బాబు, మస్తాన్ రావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.



# జల మాంత్రికుడు డాక్టర్ కే.ఎల్. రావుకు ఘన నివాళి

### 125వ జయంతి వేడుకల్లో తులసి రెడ్డి నివాళి
### నదుల అనుసంధానంతోనే స్వర్ణాంధ్ర, స్వర్ణభారత్ సాధ్యమని వక్తల అభిప్రాయం




**విజయవాడ/వేంపల్లె - సూర్య వాస్తవం:** పద్మభూషణ్, ప్రముఖ ఇంజనీర్, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ డాక్టర్ కే.ఎల్. రావు 125వ జయంతి వేడుకలు బుధవారం విజయవాడలోని కే.ఎల్. రావు భవన్‌లో ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షుడు కే. విజయా రావు, రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, సాగునీటి రంగ నిపుణులు, రైతు సంఘాల నాయకులు, ఇంజనీర్లు, కే.ఎల్. రావు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, స్వర్గీయ డాక్టర్ కే.ఎల్. రావును ”అపర భగీరథుడు, జల మాంత్రికుడు”గా అభివర్ణించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా పేర్కొంటే, వాటిని కార్యరూపంలో చూపించిన మహనీయుడు కే.ఎల్. రావు అని కొనియాడారు. పండిట్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ మంత్రివర్గాల్లో సాగునీటి, విద్యుత్ శాఖల మంత్రిగా సేవలందించిన కే.ఎల్. రావు దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఫరక్కా బ్యారేజీ, బాక్రా-నంగల్ ప్రాజెక్టు, శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల, తుంగభద్ర డ్యాం, హీరాకుడ్, కోసీ, పాంచేట్ డ్యాం, చంబల్ ప్రాజెక్టు వంటి అనేక కీలక జలవనరుల ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన మేధస్సు ప్రతిఫలించిందన్నారు. దేశంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందాలంటే గంగా--కావేరి, బ్రహ్మపుత్ర--గంగా నదుల అనుసంధానం అవసరమని కే.ఎల్. రావు విశ్వసించారని తులసి రెడ్డి గుర్తుచేశారు. అలాగే కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా గ్రామీణ విద్యుదీకరణకు విశేష ప్రాధాన్యం ఇచ్చి దేశవ్యాప్తంగా విద్యుత్ గ్రిడ్ల అనుసంధానానికి కృషి చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించినప్పుడే స్వర్ణాంధ్ర, స్వర్ణభారత్ సాకారమవుతాయని, అదే డాక్టర్ కే.ఎల్. రావు ఆశయాలకు నిజమైన నివాళి అవుతుందని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.

# మండల అభివృద్ధిపై చర్చించాలని సీపీఎం ధర్నా

### - ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన.. అధికారుల తీరుపై మండిపాటు



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** మండలంలో పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను మండల సర్వసభ్య సమావేశంలో చర్చించి పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమావేశంలో పాల్గొని వివిధ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జి. శివకుమార్ మాట్లాడుతూ, మండల సర్వసభ్య సమావేశానికి పలువురు కీలక శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు గైర్హాజరు కావడం ప్రజా సమస్యల పట్ల వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అధికారులు అవినీతి, అలసత్వం, నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల మండల అభివృద్ధి దెబ్బతింటోందని ఆరోపించారు. బ్రహ్మంగారిమఠం పుణ్యక్షేత్రంలో పందులు, సమస్య తీవ్రంగా ఉందని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ స్పందన లేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఆదేశించినప్పటికీ జింకల్‌నగర్‌లో విద్యుత్, తాగునీటి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. దేవస్థానాల ఉత్తర భాగంలోని వాగు చెత్తాచెదారంతో నిండిపోవడంతో భక్తులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జగనన్న కాలనీలో మౌలిక వసతులు, స్మశానాల అభివృద్ధి, భూ రీ-సర్వే, అసైన్డ్ భూముల సమస్యలు, సోలార్ పవర్ ప్రాజెక్టు కోసం భూసేకరణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి ఆందోళనకారులను సమావేశంలో తమ సమస్యలు వివరించాలని కోరారు. అనంతరం సీపీఎం నాయకులు ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో రామచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్‌తో పాటు ఎద్దు రాహుల్, శ్రీనివాసులు, మేరీ, గురయ్య, కలావతి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



# యువత భవిష్యత్తుకు వృత్తి నైపుణ్యాలే బలమైన పునాది

### - నైపుణ్యవంతమైన యువతే దేశ సంపద
### - “ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం” సందర్భంగా డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి పిలుపు




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను అలవర్చుకున్న యువత మాత్రమే ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సమర్థవంతంగా వినియో గించుకోగలరని డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. “ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవంను బుధవారం డైట్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ విద్యా బోధకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు నిత్యజీవితానికి ఉపయోగపడే కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలు, డిజిటల్ పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, వ్యవస్థాపక దృక్పథం వంటి జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వృత్తి విద్య విద్యార్థులను ఉద్యోగాలకు మాత్రమే కాకుండా స్వయం ఉపాధి వైపు కూడా నడిపిస్తుందని తెలిపారు. జాతీయ విద్యా విధానం--2020 (ఎన్ఈపీ-2020)లో వృత్తి విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పించబడిందని, ప్రతి విద్యార్థి కనీసం ఒక వృత్తి నైపుణ్యాన్ని నేర్చుకోవడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ఒకేషనల్ ఉపాధ్యాయులు విద్యార్థులలో సహజంగా ఉన్న ప్రతిభను గుర్తించి, దానికి తగిన శిక్షణ అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువత ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, పతకాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ అధ్యాపకులు మార్ల ఓబుల్ రెడ్డి, డైట్ ప్రధా నోపాధ్యాయురాలు నిర్మలాదేవి, ఒకేషనల్ కోఆర్డినేటర్లు షంషీర్ భాష, రామకృష్ణారెడ్డి, వృత్తి విద్యా బోధకులు ఎస్.కె. మహబూబ్ బాషా, పి. రామాంజనేయులు, ఉపాధ్యాయులు ఎం. రత్నాలు, పరశురాం, మల్లికార్జున, సదాశివుడు, 9 10 తరగతుల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏటీఎం నకిలీ కార్డుల మోసగాడి అరెస్ట్



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఏటీఎం కేంద్రాల వద్ద వృద్ధులు, అమాయకులను లక్ష్యంగా చేసుకుని నకిలీ ఏటీఎం కార్డులతో నగదు కాజేస్తున్న వ్యక్తిని వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేసినట్లు ఏఎస్పీ విభూకృష్ణ తెలిపారు. బుధవారం రాత్రి ఆయన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం కృష్ణాపురానికి చెందిన దండనగారి సిద్దేష్ అలియాస్ సిద్దు బ్యాంకు సిబ్బందిలా నటించి బాధితుల ఏటీఎం కార్డులు మార్చి ఖాతాల్లోని నగదును కాజేసేవాడని చెప్పారు. రిటైర్డ్ ఉపాధ్యాయుడు దిన్నెపాటి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వాసవి సర్కిల్ వద్ద నిందితుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.50 వేల నగదు, ఒక మొబైల్ ఫోన్, ఆరు నకిలీ ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రజలు ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దని ఏఎస్పీ సూచించారు.

# వంటలతో కాలక్షేపం చేస్తున్న ..మా ఇంటి బంగారం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకుంటున్న మార్పులు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఒకప్పుడు తనకు వంట చేయడం పెద్దగా రాదని, కిచెన్‌లో గడపడం కంటే షూటింగ్‌లు, కెరీర్‌పైనే ఎక్కువ దృష్టి పెట్టేదానినని చెప్పిన సమంత.. ఇప్పుడు పూర్తిగా మారినట్టు కనిపిస్తుంది. ప్రస్తుతం ఆమె రాయలసీమ సంప్రదాయ వంటకాలను నేర్చుకోవడంలో ఆసక్తి చూపుతున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సమంత సన్నిహితుల సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఆమె ఇంట్లోనే ఎక్కువ సమయం గడుపుతూ రాయలసీమ ప్రత్యేక వంటకాలను నేర్చుకుంటున్నారట. ఘాటు రుచులు, ప్రత్యేకమైన మసాలాలు, సంప్రదాయ తయారీ విధానాలతో ప్రసిద్ధి చెందిన సీమ వంటలను ఎంతో ఆసక్తిగా నేర్చుకుంటూ, స్వయంగా తయారు చేసి రుచి చూస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తూ, ఇంటి వాతావరణంలో ఎక్కువ సమయం గడుపుతున్నారు. దీంతో గతంలో చేయలేకపోయిన ఎన్నో విషయాలను ఇప్పుడు ఆసక్తిగా నేర్చుకుంటున్నారని సమాచారం. ప్రస్తుతం ప్రెగ్నెంట్‌గా ఉన్న సమంత బయట కార్యక్రమాలను తగ్గించి విశ్రాంతి





తీసుకుంటున్నారు. ఈ విరామ సమయంలో వంటపై దృష్టి పెట్టడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆరోగ్యకరమైన, ఇంట్లో తయారైన ఆహారం ఈ సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తూ, పోషకాహారంతో కూడిన సంప్రదాయ వంటకాలను నేర్చుకుంటున్నారని సన్నిహితులు చెబుతున్నారు. తెలుగు కుటుంబంలో కొత్త జీవితాన్ని ప్రారంభించిన తర్వాత తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక వంటకాలపై సమంతకు మరింత ఆసక్తి పెరిగిందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాయలసీమ వంటకాల ప్రత్యేక రుచిని ఆమె ఎంతో ఇష్టపడుతున్నట్లు సమాచారం.

కుటుంబ సభ్యుల కోసం స్వయంగా వంట చేసి వడ్డించడం ద్వారా కొత్త ఆనందాన్ని పొందు తున్నారని తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'మా ఇంటి బంగారం' చిత్రంలో ఓ ఇంటి కోడలిగా సమంత ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. సినిమాలో కుటుంబానికి అండగా నిలిచే పాత్రలో కనిపించిన ఆమె.. ఇప్పుడు నిజ జీవితంలో కూడా కుటుంబంతో కలిసి గడుపుతూ, వంటకాలు నేర్చుకోవడం ద్వారా మరో కొత్త కోణాన్ని పరిచయం చేస్తున్నట్లు అభిమానులు భావిస్తున్నారు.

# ప్రభాస్ అంటే ..మాంచి భోజనం గుర్తుకొస్తుంది

## హీరోయిన్ పూజా హెగ్డే ఆసక్తికర వ్యాఖ్య

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్‌తో కలిసి రాధేశ్యామ్ సినిమాలో నటించిన రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభాస్ వ్యక్తిత్వం, ఆయన ఆతిథ్యం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఇటీవల పూజా ఓ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ప్రభాస్ పేరు చెప్పగానే నాకు ముందుగా గుర్తొచ్చేది భోజనమే అని ఆయన భోజనాన్ని దొంగిలించాలనిపిస్తుందని అన్నారు. రాధేశ్యామ్ షూటింగ్ సమయంలో ఆయన పంపించే ఫుడ్ డబ్బా కోసం అందరం ఎదురు చూసేవారని.. నాకు కూడా ప్రతిరోజూ ఎంతో రుచికరమైన వంటకాలు పంపిం



చేవారు' అని చెప్పారు.ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'రాధేశ్యామ్ షూటింగ్‌కు సంబంధించిన ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ వాటిలో నాకు ఎక్కువగా గుర్తుండిపోయింది ప్రభాస్ పంపించే భోజనమే. ఆయన పంపించే డబ్బా ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేది. ఎంతో ప్రేమగా అందరికీ ఆహారం పంపించేవారు. నాకు కూడా చాలా రకాల వంటకాలు తినిపించారు. ఆ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని తెలిపారు. ఇదిలాఉంటే.. ప్రభాస్ షూటింగ్ సెట్స్‌లో తన సమచర నటులు, సాంకేతిక నిపుణులకు ఇంటి భోజనం పంపించడం కొత్త విషయం కాదు. ఇప్పటికే సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్, శ్రద్ధా కపూర్, పృథ్వీ రాజ్ సుకుమారన్ వంటి స్టార్లు ఆయన ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. ఇప్పుడు పూజా హెగ్డే కూడా అదే విషయాన్ని మరోసారి ప్రస్తావించడంతో ప్రభాస్ అభిమానులు రాజు ఎక్కడ ఉన్నా రాజేరా అంటూ ఈ వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

# అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు

## బసిల్ జోసెఫ్ సినిమా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన రాకపోయినా, తాజాగా బసిల్ జోసెఫ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. బసిల్ జోసెఫ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఐకాన్ అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేశారు. ఈ ఒక్క పోస్టే ప్రస్తుతం టాలీవుడ్, మాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఐకాన్' అనేది అల్లు అర్జున్‌కు అభిమానులు పెట్టిన బిరుదు కావడంతో, ఈ పోస్ట్ ఆయనతో చేయబోయే సినిమాపై పరోక్షంగా ఇచ్చిన హింట్ అని నెటిజన్లు భావిస్తున్నారు. అల్లు అర్జున్, బసిల్ జోసెఫ్ కలిసి సినిమా చేయనున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఇటీవల అల్లు శిరీష్ వివాహ వేడుకలో బసిల్ జోసెఫ్ పాల్గొనడం కూడా ఈ ఊహాగానాలకు మరింత బలం ఇచ్చింది. ఇద్దరి మధ్య కథా చర్చలు ఇప్పటికే జరిగినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ప్రాజెక్టును ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 'మిన్నల్ మురళి'తో సూపర్ హీరో జానర్‌లో తన సత్తా చాటిన బసిల్ జోసెఫ్, 'శక్తిమాన్' కథను అల్లు అర్జున్‌తో తెరకెక్కించ బోతున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ వార్తలను దర్శకుడు ఇప్పటికే ఖండించారు. బన్నీతో చేయబోయేది పూర్తిగా కొత్త కథేనని స్పష్టం చేశారు. కథ వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అల్లు కుటుంబానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు దీనిపై పూర్తి స్పష్టత రానప్పటికీ, ప్రాజెక్ట్ దాదాపు ఖరారైనట్లే ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయ్యాక దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో భారీ ప్రాజెక్ట్ చేయనున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాతే బసిల్ జోసెఫ్ దర్శకత్వంలో సినిమా ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమాచారం ప్రకారం, అట్లీ సినిమా బన్నీ కెరీర్‌లో 22వ చిత్రం కాగా, లోకేష్ మూవీ 23వ చిత్రంగా రానుంది. బసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌ను అల్లు అర్జున్ తన 25వ చిత్రంగా ఎ÷--లాన్ చేస్తున్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.



# కోహ్లీతో కలిసి వరల్డ్‌కప్ 2027 ప్లాన్..

భారత వన్డే జట్టు భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలకు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలతో తెరదించారు. ముఖ్యంగా 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు ప్రణాళికలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, అందులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో కోహ్లీ భవిష్యత్తుపై జరుగుతున్న చర్చలకు కొత్త కోణం లభించింది. ఇంగ్లండ్‌తో తొలి వన్డేకు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో గిల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవలి కాలంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వన్డే కెరీర్‌పై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. వీరిద్దరూ 2027లో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగుతారా లేదా అన్న ప్రశ్నలు తరచూ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గిల్ స్పందిస్తూ, తాను రెండు రోజుల క్రితమే విరాట్ కోహ్లీతో కలిసి 2027 ప్రపంచకప్‌కు సంబంధించిన ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించినట్లు వెల్లడించారు. "మేము జట్టు కాంబినేషన్ గురించి మాట్లాడుకున్నాం. ప్రపంచకప్ జట్టులో ఎవరెవరు ఉండొచ్చు, ప్రస్తుతం జట్టులో లేకపోయినా భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే ఆటగాళ్లు ఎవరు, ఏ ఆటగాడిని ఏ స్థానంలో ఆడించడం జట్టుకు ఉపయోగపడుతుంది వంటి అనేక అంశాలపై చర్చించాం" అని గిల్ తెలిపారు. ఈ వ్యాఖ్యలు చూస్తే కోహ్లీని కేవలం సీనియర్ ఆటగాడిగానే కాకుండా, జట్టు




వ్యూహాల రూపకల్పనలో భాగస్వామిగా కూడా భారత జట్టు యాజమాన్యం పరిగణిస్తున్నట్లు స్పష్టమవుతోంది. కొద్ది రోజుల క్రితం విరాట్ కోహ్లీ మాట్లాడుతూ, తాను తన స్థానాన్ని నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఉన్న జట్టులో కొనసాగాలని అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు. అలాంటి సమయంలో గిల్ చేసిన తాజా వ్యాఖ్యలు కోహ్లీపై జట్టు యాజమాన్యానికి ఉన్న విశ్వాసాన్ని మరోసారి తెలియజేశాయి. తన నాయకత్వంలో కూడా కోహ్లీ కీలక పాత్ర పోషిస్తారని గిల్ స్పష్టం చేసినట్లుగా ఈ వ్యాఖ్యలను విశ్లేషకులు భావిస్తున్నారు. కెప్టెన్ పదవి నుంచి తప్పుకున్న తర్వాత టెస్టులు, టీ20ల్లో కోహ్లీ ప్రత్యక్షంగా నాయకత్వ వ్యవహారాల్లో పెద్దగా పాల్గొనలేదు. అయితే ఇప్పుడు 2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో ఆయనతో కలిసి వ్యూహాలపై చర్చించడం కొత్త పరిణామంగా భావిస్తున్నారు. ఇది జట్టు నిర్మాణంలో కోహ్లీ అనుభవానికి ఇప్పటికీ ఎంత ప్రాధాన్యం ఉందో తెలియజేస్తోందని క్రికెట్ నిపుణులు అంటున్నారు. వన్డే క్రికెట్‌లో కెప్టెన్‌గా కూడా కోహ్లీ అద్భుతమైన రికార్డు సొంతం చేసుకున్నారు. ఆయన భారత జట్టుకు మొత్తం 95 వన్డేల్లో కెప్టెన్‌గా వ్యవహరించి 65 విజయాలు అందించారు. 68.42 శాతం విజయశాతంతో ఒకటి కంటే ఎక్కువ వన్డేలకు కెప్టెన్‌గా వ్యవహరించిన భారత కెప్టెన్లలో అత్యుత్తమ విజయశాతాన్ని నమోదు చేశారు. ఈ గణాంకాలు కూడా ఆయన నాయకత్వ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వయస్సు గురించి వస్తున్న ప్రశ్నలపైనా గిల్ స్పందించారు. గత పదేళ్లుగా భారత బ్యాటింగ్‌కు ఈ ఇద్దరూ వెన్నెముకగా నిలిచారని కొనియాడారు. వివిధ దేశాల్లో, భిన్నమైన పరిస్థితుల్లో ఎన్నో మ్యాచ్‌లు గెలిపించిన అనుభవం వారికి ఉందని చెప్పారు. వారి అనుభవం, నైపుణ్యం జట్టుకు ఇప్పటికీ ఎంతో విలువైనవని స్పష్టం చేశారు. భారత వన్డే జట్టు భవిష్యత్తు నిర్మాణంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పిస్తూనే, అనుభవజ్ఞులైన కోహ్లీ, రోహిత్‌ల మార్గ దర్శకత్వాన్ని కూడా వినియోగించుకోవాలనే ఆలోచనలో జట్టు యాజమాన్యం ఉన్నట్లు గిల్ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. 2027 ఐసీసీ వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా భారత జట్టు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తుండగా, కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఆ ప్రణాళికల్లో కీలక భాగస్వాములుగానే కొనసాగుతున్నారని గిల్ వ్యాఖ్యలు స్పష్టం చేశాయి.






# సీనియర్ల రాకతో బలంగా టీమిండియా జట్టు

ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా ఎట్టకేలకు విజయాన్ని అందుకుంది. ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చిత్తు చిత్తుగా ఓడిన భారత జట్టు.. తొలి వన్డేలో మాత్రం ఘనవిజయాన్ని అందుకుంది. సీనియర్లు రావడంతో జట్టు బలంగా తయారైంది. మొదట బౌలర్లు ప్రతాపం చూపిస్తే.. ఆ తర్వాత బ్యాటర్లు రెచ్చిపోయారు. ఫలితంగా భారత జట్టు 6 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు విఫలం అయ్యారు. కోహ్లీ కేవలం 5 పరుగులు చేసి అవ్వటైతే.. రోహిత్ శర్మ 11 పరుగులు మాత్రమే చేశాడు. అయితే గిల్ (80 రిటైర్డ్ హర్ట్) జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో భారత్ గెలవడానికి ముఖ్య కారణం బౌలర్లు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ ఆరంభంలో మంచి ప్రదర్శన చేసింది. ముఖ్యంగా బెన్ డకెట్ (43) అద్భుతంగా ఆడాడు. తొలి వికెట్‌కు బెతెల్ (14)తో కలిసి 61 పరుగులు జోడించారు. ఈ దశలో ఇంగ్లండ్ 300కు పైగా పరుగులు చేస్తుందని అంతా అనుకున్నారు. అయితే ఇక్కడే మ్యాచ్ మలుపు తిరిగింది. కొత్త బౌలర్ గుర్నార్ బ్రార్ టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. బంతిని అందుకున్న అతడు 3 బంతుల వ్యవధిలో 2 వికెట్లు తీశాడు. 13వ ఓవర్ వేసిన బ్రార్.. మొదట జాకబ్ బెతెల్‌ను అవుట్ చేశాడు. అనంతరం డేంజరస్ ప్లేయర్ బెన్ డకెట్‌ను అవుట్ చేశాడు. దాంతో ఇంగ్లండ్ 2 పరుగుల తేడాతో రెండు వికెట్లను కోల్పోయింది. ఇక ఇక్కడి నుంచి భారత జట్టు పుంజుకుంది. ఆ వెంటనే మరో డేంజరస్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను బుమ్రా అవుట్ చేశాడు. అంతే ఇంగ్లండ్ వెంటవెంటనే 3 వికెట్లను కోల్పోయింది. ఆ తర్వాత కూడా ఇంగ్లండ్ క్రమం తప్పకుండా వికట్లను కోల్పోయింది. ఒక దశలో 61 పరుగులకు వికెట్ లేకుండా ఉన్న ఇంగ్లండ్.. 46 పరుగుల తేడాతో 6 వికెట్లను కోల్పోయింది. గుర్నూర్ బ్రార్ 9 ఓవర్లలో 2 వికెట్లు తీశాడు. అయితే మ్యాచ్ మధ్యలో కాస్త అతి కూడా చేశాడు. బెన్ డకెట్ నేరుగా కొట్టిన షాట్‌ను అడ్డుకున్న బ్రార్.. బంతిని డకెట్ వైపు విసిరాడు. ఆ తర్వాత బంతిని డకెట్ సిక్సర్ బాదాడు. సోషల్ మీడియాలో.. ఇలాంటి అతి పనులు చేయకు బ్రార్.. నీలో గొప్ప ట్యాలెంట్ ఉందంటూ ఫ్యాన్స్ కామెంట్స్ పెడుతున్నారు.

# అంగన్‌వాడీలకు ఆధునిక హంగులు..

- చిన్నారుల ఆరోగ్యానికి మరింత భరోసా
- 216 కేంద్రాలకు ఇండక్షన్ స్టౌలు
- 277 మంది లబ్దిదారులకు బాలామృతం ప్లస్ కిట్ల పంపిణీ
- పోషణ్ వాటికలతో పోషకాహార భద్రత..
- ఆధునిక సదుపాయాలతో అంగన్‌వాడీల సేవలకు కొత్త దిశ



**నాయుడుపేట- సూర్య వాస్తవం:** చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పోషకాహారం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరి స్తోందని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బుధవారం నిర్వహించిన అంగన్‌వాడీ కేంద్రాల ఆధునికీకరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన ఆధునిక సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని 216 అంగన్‌వాడీ కేంద్రాలకు 216 ఇండక్షన్ స్టౌలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అలాగే టాటా ట్రస్ట్స్ సహకారంతో 277 మంది లబ్ధిదారులకు బాలామృతం ప్లస్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాలేనని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్య పరిరక్షణ అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావించి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ సేవలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక సౌకర్యాలను అందిస్తున్నామని, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

**పోషణ్ వాటికలతో ప్రతి అంగన్‌వాడీ స్వయం సమృద్ధి దిశగా**

ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి పి. వసంత బాయి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'పోషణ్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న 'పోషణ్ వాటికలు' అంగన్‌వాడీ కేంద్రాలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాన్ని వినియోగించి కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల మొక్కలను పెంచడం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సహజసిద్ధమైన, తాజా పోషకాహారం అందించవచ్చని వివరించారు.పోషణ్ వాటికల ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంతో పాటు, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెరుగుతుందని, పర్యావరణ పరిరక్షణకు కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త పోషణ్ వాటికను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆమె సూచించారు.

**ఇండక్షన్ స్టౌలతో పరిశుభ్రత.. వేగవంతమైన వంట ఏర్పాట్లు**

సీడీపీఓ ఉమామహేశ్వరి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన ఇండక్షన్ స్టౌలు వంట ప్రక్రియను మరింత సులభతరం చేస్తాయని చెప్పారు. సంప్రదాయ వంట విధానాలతో పోలిస్తే ఇండక్షన్ స్టౌల వినియోగం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు పరిశుభ్రత, భద్రత కూడా మెరుగుపడుతుందని తెలిపారు. పొగ లేకుండా, తక్కువ విద్యుత్ వినియోగంతో వేగంగా ఆహారం సిద్ధం చేయడం వల్ల చిన్నారులకు వేడి వేడి పోషకాహారం సకాలంలో అందించే అవకాశం ఉంటుందని వివరించారు.


**బాలామృతం ప్లస్‌తో పిల్లల ఆరోగ్యానికి మరింత బలం**

టాటా ట్రస్ట్స్ సహకారంతో పంపిణీ చేసిన బాలామృతం ప్లస్ కిట్లు చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన ప్రత్యేక పోషకాహార ప్యాకేజీలని సీడీపీఓ ఉమామహేశ్వరి తెలిపారు. శరీర ఎదుగుదలకు అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజలవణాలు సమృద్ధిగా ఉండే ఈ పోషకాహారం పిల్లల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడంతో పాటు, శారీరక, మానసిక వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మంలో నోడల్ అధికారి శ్రీమతి వసంతి, ఐసీడీఎస్ అధికారులు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అంగన్‌వాడీ సేవల మరింత బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# రైతు భరోసాకు మరో బలమైన అడుగు

- పచ్చిరొట్టె జీలగల పంపిణీలో నూతలపాటి లక్ష్మీ వరప్రసాద్ నాయుడు
- భూసార పరిరక్షణకు ప్రభుత్వ చేయూత
- 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె జీలగల పంపిణీ
- రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- నాణ్యమైన విత్తనాలు -- సేంద్రియ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం
- కూటమి ప్రభుత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యం
- నూతలపాటి లక్ష్మీ వరప్రసాద్ నాయుడు వెల్లడి



**పెళ్లకూరు- సూర్య వాస్తవం:** రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నూతలపాటి లక్ష్మీ వరప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలంలోని పెళ్లకూరు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు పచ్చిరొట్టె జీలగల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి సారాన్ని సహజసిద్ధంగా పెంచేందుకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్టె జీలగల విత్తనాలను రైతులకు అందజేస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయ భూముల ఉత్పాదకతను పెంచుకోవాలని సూచించారు. వరి, మిరప తదితర ప్రధాన పంటలను సాగు చేసే ముందు పచ్చిరొట్టె జీలగలను సాగు చేసి భూమిలో కలపడం వల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి, భూసారం మెరుగు పడుతుందని వివరించారు.

దీంతో రసాయన ఎరువుల వినియోగం తగ్గడంతో పాటు పంట దిగుబడులు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ శాఖ కార్యాలయాలు, ఆగ్రోస్ కేంద్రాల ద్వారా ఈ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాంకేతిక సలహాలు, సబ్సిడీ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోందని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న కార్యక్రమాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కిలారి గోపి యాదవ్, వ్యవసాయ అధికారి విజయభారతి, గ్రామ వ్యవసాయ అధికారి పుట్టయ్య, కృపాకర్ రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ ఫిర్యాదులపై తాసిల్దార్ రాజేంద్ర సమీక్ష



**దొరవారిసత్రం-సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉచ్చూరు గ్రామస్తులు సమర్పించిన ఫిర్యాదులపై బుధవారం దొరవారిసత్రం తాసిల్దార్ రాజేంద్ర ఫిర్యాదుదారులతో సమీక్ష నిర్వహించారు.ఆ గ్రామ ప్రజలు కలెక్టర్ వెంకటేశ్వర్ కు సమర్పించిన అర్జీలలో రెండింటినీ అక్కడే పరిష్కరించారు.మిగిలిన నాలుగు ఫిర్యాదులను ఫిర్యాదుదారుల నుండి స్టేట్మెంట్ రికార్డు చేశారు.నాలుగింటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఏ సమస్యలు ఉన్న మండల కేంద్రంలో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులు చేసి పరిష్కరించుకోవాలనిగ్రామస్తులకు తెలియజేశారు.వ్యయ ప్రయాసలతో తిరుపతి కలెక్టర్ కార్యాలయానికి వెళ్లకుండా, అందుబాటులో మండల కేంద్రంలో జరిగే ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.అనంతరం ఆరిమేనికండ్రిగ ఎంపీపీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను, హాజరు పట్టికను పరిశీలించి ఆహార పదార్థాల నాణ్యత రుచి చూసి తెలుసుకున్నారు. విద్యార్థులు నలుగురే ఉండడంతో అడ్మిషన్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో భార్గవ్ తదితరులు ఉన్నారు.

## రైతులకు ఔషధ సుగంధ మొక్కలను పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్**



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** విజయవాడలో బుధవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఔషధ,సుగంధ మొక్కల సాగు--మార్కెటింగ్ ప్రాధాన్యతపై సదస్సులో రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఔషధ,సుగంధ మొక్కల ప్రోత్సాహానికి రూపొందించిన వెబ్‌సైట్‌ను ప్రారంభించడంతో పాటు,ప్రపంచ రికార్డు గుర్తింపు పొందిన ఆయుర్వేద, ఔషధ మొక్కల గ్రంథాలను ఆవిష్కరించారు.అలాగే రైతులకు ఔషధ,సుగంధ మొక్కలను పంపిణీ చేశారు.అనంతరం మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఔషధ మొక్కలకు పెరుగుతున్న డిమాండ్, అశ్వగంధ, ఉసిరి, మునగ, కలబంద వంటి ఔషధ పంటల ఆర్థిక అవకాశాలను ప్రస్తావిస్తూ, సాంప్రదాయ పంటలతో పాటు లాభదాయకమైన ప్రత్యామ్నాయంగా ఔషధ మొక్కల సాగుపై రైతులు దృష్టి సారించాలని మంత్రి సూచించారు.కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు (ఎఫ్ పిఓఎస్) అందిస్తున్న ప్రోత్సాహం, ప్రాసెసింగ్ యూనిట్లు,విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఆయుష్ రంగ అభివృద్ధి,ఔషధ మొక్కల సాగు విస్తరణ,ఆధునిక వైద్య సేవలతో సంప్రదాయ వైద్య విధానాల సమన్వయం ద్వారా రైతుల ఆదాయం పెంచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం

**- మంత్రి సత్య కుమార్ యాదవ్"**





**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తూ ఉందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఆయన బుధవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన జలహారతి--పవిత్ర సంగమం'కార్యక్రమంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహచర మంత్రులు శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు,గోదావరి--కృష్ణా నదుల అనుసంధానం ద్వారా సాగు,తాగు,పారిశ్రామిక అవసరాలకు నీటి వినియోగాన్ని విస్తరించే కార్యాచరణపై వివరించారు.పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడం వల్ల రాయలసీమకు నీటి లభ్యత మరింత మెరుగుపడే అవకాశాలను ప్రస్తావించారు. సాగునీటి రంగంలో చేపడుతున్న పెట్టుబడులు,తుంగభద్ర డ్యామ్, ధవళేశ్వరం బ్యారేజీ ఆధునీకరణ పనులు, పోలవరం ప్రాజెక్టు పురోగతి,నిర్వాసితుల పునరావాసం,అలాగే రాష్ట్రంలోని ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ వివరించారు.

## రాష్ట్రస్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్



**దొరవారిసత్రం- సూర్య వాస్తవం :** అమరావతి తాడేపల్లిలో నిర్వహించిన ఎన్డీఏ కూటమి రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో బుధవారం రాష్ట్ర వైద్య,ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ,రాష్ట్ర,జిల్లా స్థాయి ఎన్డీఏ సమన్వయ కమిటీల ఏర్పాటు, కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం, ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా విస్తృత అవగాహన కల్పించడం,ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం, కూటమి శ్రేణులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసే అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వ హించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి,సుపరిపాలన లక్ష్యాలతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షాలన్నీ సమిష్టిగా పనిచేయాలనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది.

## భూసార పరీక్ష ప్రాముఖ్యతపై విద్యార్థులకు శిక్షణ



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** ఏపీ మోడల్ స్కూల్, మావిళ్లపాడు ఆంధ్రప్రదేశ్ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల,ఏకొల్లు విద్యార్థులకు భూసార పరీక్ష కేంద్రం తిరుపతి,జిల్లా వనరుల కేంద్రం తిరుపతి, దొరవారిసత్రం మండల వ్యవసాయ అధికారి సంయుక్తంగా, బుధవారం భూసార పరీక్ష ప్రాముఖ్యతపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూసార పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి కళ్యాణ్ భూసార పరీక్ష నిర్వహించడానికి మట్టి సేకరణ విధానాన్ని,భూసార పరీక్ష కావలసిన మట్టిని సేకరించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వ్యవసాయ అధికారి వేణుగోపాల్,భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత భూమి యొక్క సారమును నిలుపుకోవాల్సిన అవసరం గురించి వివరించారు. దొరవారిసత్రం మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయి భూసార పరీక్ష ఎందుకు నిర్వహించాలి అది ఏ విధంగా సాగు ఖర్చును తగ్గించడం, వాతావరణం పరిరక్షణకు ఏ విధంగా తోడ్పడుతుందో విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8,9 తరగ తులకు చెందిన విద్యార్థులు,కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )

# దానయ్య కుటుంబానికి ఏం సమాధానం చెప్తావు జగన్

## - వై నాగేశ్వరరావు యాదవ్ ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**కర్నూల్ -సూర్య వాస్తవం :** 18 ఏళ్ల కుర్రాడు చంపేస్తే తప్పు లేదా మరి వారి కుటుంబాన్ని నీవు పోషిస్తావా జగన్ అంటూ ధ్వజమెత్తిన వై నాగేశ్వరరావు యాదవ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పోతురాజు రవికుమార్ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ విజయకుమార్ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప ఈరోజు వై. ఎన్.ఆర్. కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శుక్రవారం రాత్రి పలాసలో మాజీమంత్రి అప్పలరాజు పెద్దకుమారుడు ఆరవ్ వర్మ బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని అతివేగంగా నడుపుతూ రోడ్డుపై వెళ్తున్న గొర్రెల కాపరి దుబ్బ దానయ్యను ఢీకొట్టాడు ప్రమాదంలో నిరుపేద ప్రాణం పోవడానికి కారకుడైన తన కుమారుడిని చట్టం నుంచి తప్పించేందుకు మాజీమంత్రి, వైసీపీ నేత సీదిరి అప్పలరాజు ఆడిన నాటకం బట్టబయలైంది వ్యవస్థలను తప్పుదారి పట్టించి తన ప్రధాన అనుచరుడితో నేరం ఒప్పించాలని పన్నిన కుయుక్తులు బెడిసికొట్టాయి. అన్నీ తెలిసిన జగన్ దానయ్య కుటుంబాన్ని పరామర్శించకపోగా కేవలం 18 సంవత్సరాల అబ్బాయికి తెలిసి తెలియని వయసు కావాలని ఆక్సిడెంట్ చేయలేదని



మాజీ మంత్రి కొడుకును వెనుకేసుకొని వచ్చిన జగన్ కి సిగ్గుందా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాం. జగన్ మాట్లాడే విధానం ఎలా ఉందంటే ఎవర్నైనా చంపొచ్చు మా పార్టీలో అది తప్పుకాదు అన్నట్టు ఉంది. సిగిరి అప్పలరాజును దండించాల్సింది పోయి జగన్ సమర్థించాలని ప్రయత్నించడం సిగ్గుచేటు జగన్ కు యాదవులంటే చిన్నచూపు అని ఆయన మాటలలో తెలిపోయింది డబ్బు లేని నిరుపేద ప్రాణానికి విలువ లేదా జగన్ దానయ్య కుటుంబం పక్షాన నిలబడేది పోయి, అప్పలరాజు కొడుకు తప్పులేదు అన్నట్లు మాట్లాడుతున్న నీ మాటలు రాష్ట్ర ప్రజలు యాదవులందరూ చూస్తూ వ్యతిరేకిస్తున్నారని తెలుసుకో బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోగా వారి కుటుంబానికి అండగా ఉంటామంటూ భరోసా ఇవ్వకపోగా వారిది ప్రాణమే కాదన్నట్టు మాట్లాడుతున్న జగన్ అప్పలరాజు కుమారుడిని శిక్షించే వరకు యాదవులందరం వదిలిపెట్టమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం ఎన్డీఏ ప్రభుత్వం ఎల్లప్పుడూ దానయ్య కుటుంబానికి అండగా ఉంటుందని వారి కుటుంబానికి టీడీపీ ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి లోకేష్ బాబు కి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు యాదవులందరూ తరుపున తెలియజేయడం జరిగింది .

# రైతులందరూ పంట భీమాను చేయండి

## - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ ? డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**నంద్యాల- సూర్య వాస్తవం :**నంద్యాల జిల్లా రైతులందరికీ ఎల్నీనో వాతావరణ ప్రభావం వలన వర్షాలు లేక పంటలు చాలా వరకు నష్టపోయే అవకాశం ఉన్నందున రైతులందరూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ఆర్ డబ్ల్యు బి సి ఐఎస్ పంట బీమా ప్రీమియం నమోదు చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి తెలిపారు. రైతులు



నష్టపోకూడదని ప్రతి రైతు పంట బీమా ను నమోదు చేసుకోమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పడం జరిగిందని అన్నారు పంట భీమా వివరాలకు ఈ విధంగా పత్తి ప్రీమియం ఎకరాకు రూ.1600 కు బీమా మొత్తం రూ. 40,000
వేరుశనగ ప్రీమియంఎకరాకు రూ.560కు, బీమా మొత్తం రూ.28,000
అరటి ప్రీమియం ఎకరాకు రూ. 2750కు, బీమా మొత్తం రూ. 55,000
నమోదు చేసుకొనుటకు చివరి తేదీ:30.07.2026 లోగ ఈ పంట బీమా ను అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ చెల్లిస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రధాన్ మంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఫబయ్ ) ద్వారా ఇలా వరి ప్రీమియం ఎకరాకు రూ.160 కు, బీమా మొత్తం రూ.16000 పప్పు ధాన్యాలు(కింది,సెనగ) ప్రీమియం ఎకరాకు రూ.400కు, బీమా మొత్తం 20,000ఎర్ర మిరపకాయలు ప్రీమియం ఎకరాకు రూ.2880/- కు, బీమా మొత్తం రూ.90000. ఇలా మొక్కజొన్న , మినుములు వేసిన పంట రైతులు పంట బీమా ను తప్పని సరిగా నమోదు చేసుకోమని కోరారు.

# ఆలయ నిర్మాణానికి ముందుకొస్తున్న దాతలు

## - శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామికి 50, 116లు వితరణ చేసిన విద్యుత్ శాఖ ఏ ఈ మధుసూదన్ రావు

**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలోని పురాతన శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయ పునర్ని ర్మాణం కోసం మండల విద్యుత్ శాఖ అధికారి కె. మధుసూదనరావు, భార్య వహీదా దంఎదతులు రూ.50,116, పురోహితుడు పురుషోత్తంకు అంద జేశారు. శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి దేవాలయం శిథిలావస్థకు చేరడంతో పునఃనిర్మాణం చేపట్టడం కోసం ప్రభుత్వం 1కోటి 60 లక్షల రూపాయలు మంజూరు చేయగా దీనికి మ్యాచింగ్ గ్రాంట్ 40 లక్షలు భక్తుల ద్వారా విరాళాలు సేకరించి మ్యాచింగ్ గ్రాంట్ కోటాను ప్రభుత్వానికి అందజేయాల్సి ఉండగా అందులో భాగంగా ప్రథమ దాతగా ఏఈ మధుసూదనరావు ఫోన్ పే ద్వారా అందజేశారు అని అర్చకుడు ఆలయ కమిటీ వారు తెలియజేశారు కుటుంబ సభ్యులను కలసి ఆలయ



నిర్మాణానికి ఎంత ఇచ్చినను తక్కువే అన్నారు.

# నేడు టిడిపి కార్యాలయంలో మండల కూటమి నాయకుల సమావేశం

## - ప్రజల సమస్యలకు ప్రజాధర్బార్ :ఎమ్మెల్యే గుమ్మనూరు

**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణ , మండల కూటమి నాయకులు ఉదయం 10 గంటలకు పామిడి పట్టణం టిడిపి కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మ నూరు జయరాం తనయుడు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున పామిడి మండల మరియు పట్టణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై ఏవైనా సమస్యలు ఉంటే అర్జీ రూపంలో ఈఅవకాశాన్ని సద్వినియోగపరుచుకుని మీకు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యేకి అర్జీ రూపంలో విన్నవించుకొని పరస్కరించుకోవాలని ఈ అవ కాశాన్ని సమస్యలున్న ప్రజలు సద్వినియోగ పరుచుకోవాల్సిందిగా టిడిపి కన్వీనర్లు మోహన్ కృష్ణ, సురేష్ రెడ్డి తెలిపారు.





# పార్టీ కోసం కష్టపడిన వారికి పట్టం కట్టిన బిజెపి

## - మండల అధ్యక్షుడిగా మూడవసారి ఏకగ్రీవంగా చంద్రపల్లి బి.దామోదర్ నాయుడు ఎన్నిక



**ప్యాపిలి -సూర్య వాస్తవం :** స్థానిక మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామానికి చెందిన కెబిదామోదర్ నాయుడు భారతీయ జనతా పార్టీ ప్యాపిలి మండల అధ్యక్షుడిగా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభి రుచి మధు ఆదేశాల మేరకు బుధవారం నంద్యాల పట్టణం లోని బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశంలో కె బి దామోదర్ నాయుడుని మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం దామోదర్ నాయుడు మాట్లాడుతు మండలం లోని గ్రామాలలో నిత్యం పర్యటిస్తూ అధికార ప్రతిపక్షపార్టీలకు దిటుగా బిజెపి పార్టీ ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని అలాగే తనను నమ్మి పార్టీ మరోసారి మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ పార్టీని బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలకు అండగా ఉంటు పార్టీలో కీలకంగా వ్యవహారిస్తామన్నారు.అంతే కాకుండ 2029కి మండలంలోని ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జండా ఎగురు వేస్తామన్నారు ఈ ఎన్నిక పట్ల పలువురు బిజెపి నాయకులు హార్షం వ్యక్తం చేశారు.

# సమస్యల సేకరణ ఎస్టియు సభ్యత్వ నమోదు



**పామిడి - సూర్యవాస్తవం :** అనంతపురం జిల్లా ఎస్టియు పామిడి మండల శాఖ ఆధ్వర్యంలో సమస్యల సేకరణ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అడిట్ కమిటీ మెంబర్ వి రాజశేఖర్ వివిధ ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఉపాధ్యాయ ఉద్యోగుల నాయబద్ధమైనటువంటి డిమాండ్లను పెడచెవిన పెట్టిందని కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి మధ్యంతర భృతి 30శాతం వెంటనే ప్రకటించాలనిఅదే విధంగా సి.పి.ఎస్ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని బోధనేతర కార్యక్రమాల నుండి ఉపాధ్యాయులకు విముక్తి కల్పించాలనిఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు డీ.ఏ.లను తక్షణమే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న అన్ని రకాల బకాయిలను విడుదల చేయాలని మిషన్ 2027 పదవ తరగతి కార్యక్రమాలు కార్యక్రమాలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.టి.యు. రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు వి.రాజశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.నాగభూషణం, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కే.సుధాకర్, మండల అధ్యక్షుడు వై.రామాంజనేయులు, వాసు దేవ్ వి.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ హుండీ దొంగల ముఠా అరెస్ట్..

## - నగదు, ఆటో, సీసీ కెమెరాలు స్వాధీనం

ఉరవకొండ - సూర్య వాస్తవం ప్రతినిధి : ఉరవకొండ పరిసర ప్రాంతాలలో దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని హుండీ చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల దొంగల ముఠాను ఉరవకొండ పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సి.ఐ.మహానంది,ఎస్.ఐ జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి రెండు చోరీ కేసులను ఛేదించారు. జులై 7, 8 తేదీల మధ్య పెన్నోబిలం గ్రామంలోని శ్రీ ఉద్భవ మహాలక్ష్మి ఆలయంలో హుండీని పగులగొట్టి నగదు అపహరించిన నిందితులు, గుర్తింపు ఆధారాలు లేకుండా ఉండేందుకు ఆలయంలోని నాలుగు సీసీ కెమెరాలను కూడా దొంగిలించారు. దర్యాప్తులో గుంతకల్లుకు చెందిన తోటకూర గుజ్జల విశ్వతేజ (21), తలారి వంశీకృష్ణ (20), బోయ మహేష్ (20)లను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.20,600 నగదు, చోరీకి ఉపయోగించిన ఆటో, నాలుగు సీసీ కెమెరాలు, ఒక హుండీని స్వాధీనం చేసుకున్నారు. ఆలయాల్లో చోరీలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

